ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
మంగళవారం 22 ఆగస్టు 2017



సింగరేణిలో మోగిన నగారా

- అక్టోబర్ ఐదున ఎన్నికలు
- షెడ్యూల్ ప్రకటించిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్
- హైదరాబాద్‌లో అధికారులతో సమావేశం
- బొగ్గు గనుల్లో సందడి వాతావరణం

7



16

నకిలీ అకాడమీలు.. కాసుల డిగ్రీలు



- ఖమ్మంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న సెంటర్లు
- మోసపోతున్న నిరుద్యోగులు
- సంస్థలపై అజమాయిషీ కరవు ?



'ఏడాదంతా పగలు.. రాత్రి కష్టపడి చదవాల్సిన పనిలేదు.. క్లాసులకు రావాల్సిన అవసరం అంతకంటే లేదు.. మా అకాడమీలో చేరి అడిగినంత ఫీజు చెల్లిస్తే చాలు మీకు కావాల్సిన డిగ్రీలు, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి పట్టాలు చేతిలో ఉంటాయి'.. 'పాస్ గ్యారంటీ' అంటూ విచ్చల విడిగా వెలుస్తున్న ఎడ్యుకేషన్ అకాడమీలు చెబుతున్న తీయని మాటలివి.. వీటి మాయలో పడి అనేకమంది మోసపోతున్నారు. అకాడమీల పేరుతో జిల్లాలో అక్రమ దందాలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల ఖమ్మం నగరంలో వెలుగు చూసిన ఘరానా మోసం ఉదంతంలో ఇలాంటి దందాలు జిల్లాలో అనేకం ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

– ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం ఎడ్యుకేషన్

11



ఇటీవల హైదరాబాద్‌లో 181 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మహిళలకు అండ 181

- అతివల రక్షణకు టోల్‌ఫ్రీ నెంబర్
- పోలీస్‌కంట్రోల్‌రూంకు అనుసంధానం
- జిల్లా నుంచి తొలికేసు నమోదు
- బాధితురాలికి అధికారుల కౌన్సెలింగ్

9



కల్తీకి వినియోగిస్తున్న నూనె

సత్తుపల్లిలో కల్తీ గుట్టురట్టు

- 'టాస్క్‌ఫోర్స్' దాడిలో బయట పడ్డ సామగ్రి
- అనుమతులు లేకుండానే ఉత్పత్తి

6

పారిశుద్ధ దోపిడీ

- అక్రమాలకు అడ్డాగా పంచాయతీలు
- సామగ్రి పేరుతో నిధుల స్వాహా!
- ప్రతి సీజన్‌లోనూ ఇదే తంతు..
- క్షేత్రస్థాయిలో కనిపించని పారిశుధ్య నిర్వహణ
- గ్రామాల్లో పెరుగుతున్న జ్వరాలు, వ్యాధులు



ఏ గ్రామాన్ని చూసినా ఇలాంటి దృశ్యాలే..

అసలే వర్షాకాలం... వ్యాధులు ప్రబలే సమయం.. పల్లెల నుంచి పట్టణాల వరకు జనం మంచాన పడుతున్న వేళ, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలి. ఎక్కడా నిర్లక్ష్యానికీ, అవినీతికీ ఆస్కారం ఉండకూడదు. కానీ పల్లెల్లో పరిస్థితి భిన్నంగా ఉంది. జిల్లాలోని చాలా పంచాయతీల్లో పారిశుధ్యం పేరుతో నిధుల స్వాహా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అరకొరగా పనులు చేసి నకిలీ బిల్లులతో పారి'శుద్ధ దోపిడీ ' చేస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

– ఆంధ్రజ్యోతి, ఖమ్మం

11

రాములుకు 'ఆటా' జాతీయ అవార్డు

ఏన్కూరు: ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జంగా రాములు 'ఆటా' జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈమేరకు ఆటా జాతీయ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావుద్వారా సమాచారం అందుకున్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏటా అవార్డీ టీచర్స్ అసోసియేషన్(ఆటా) జన్మస్థలమైన భద్రాచలంలో ప్రతిష్ఠాత్మకంగా అందజేసే 'ఆటా' జాతీయ పురస్కారానికి ఉపాధ్యాయుడు రాములు ఎంపికయ్యారు. అక్టోబరు ఎనిమిదోతేదీన భద్రాచలంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు, తానా, తెలంగాణభాష సాంస్కృతికశాఖ, మాగంటి సూర్యం, పాకాల దుర్గాప్రసాద్ తదితర భద్రాచలం పురప్రముఖుల సమక్షంలో ఈ అవార్డు అందుకోనున్నారు. గతంలోకూడా ఉపాధ్యాయుడు రాములు పలుఅవార్డులు అందుకున్నారు. ఆటా జాతీయ అవార్డుకు ఎంపికైన రాములును హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.


ఉపాధ్యాయుడు జంగా రాములు

నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

ఖమ్మం వ్యవసాయం: ప్రభుత్వరంగ బ్యాంకులు.. ప్రైవేటీకరణ, విలీనం, నష్టాల్లో ఉన్న బ్యాంకులమూసివేత, నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ)రైటాఫ్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చారు. జిల్లాలో అన్నిప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఉద్యోగులు ఆందోళనకుదిగనున్నారు. వీరికి వివిధ పార్టీలుకూడా మద్దతుతెలిపాయి. బ్యాంకు సేవలు నిలిచిపోనున్నట్టు స్పష్టమవుతోంది. ఉద్దేశ్యపూర్వకంగాఎగవేతలను నేరంగా ప్రకటించడం, ఎన్‌పీఏలద్వారా రికవరీ పార్లమెంటరీకమిటీ చేసిన సూచనలను అమలు చేయడంవంటి డిమాండ్లతో కార్పొరేట్ ఎన్‌పీఏల భారాన్ని చార్జీలు పెంచడంద్వారా సామాన్యబ్యాంకు బాధితులపై మోపకూడదనిఅఖిలభారత బ్యాంకుఉద్యోగుల సంఘం ప్రకటించింది. బ్యాంకు బ్యూరోవిధానాన్ని రద్దుచేయాలని, మొండిబకాయిల వసూలుకు కఠినచర్యలు తీసుకోవాలనే డిమాండ్ల నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగుల ఆందోళనకొనసాగుతుందని ఉద్యోగసంఘాల నేతలు పేర్కొంటున్నారు. చెక్కుక్లియరెన్స్‌లు ఇతర బ్యాంకుపనులకు ఆటంకం కలగనుంది.

డిమాండ్లన్నీ ఖాతాదారుల కోసమే .. చంద్రశేఖర్‌రావు, ఏజీఎస్, ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్



ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగుల సమ్మె ఖాతాదారుల కోసమే. బ్యాంకులకు 12 లక్షల కోట్ల ఖాతాదారుల సొమ్ముకట్టాలి. 90 శాతం కార్పొరేట్ రంగాలవారే అప్పుతీసుకున్నారు. వారిపేర్లు బయటకురాకపోవటం విడ్డూరం. సుప్రీంకోర్టు సీల్డ్‌కవర్‌లోనే పేర్లు ఇచ్చింది. అప్పుతీసుకున్న సొమ్మంతా ఖాతాదారులదే. బకాయిలవసూలుకు చట్టసవరణ చేయాలి. వారి ఆస్తులు జప్తునకు ఇతరచట్టాలు తేవాలి. విదేశీ బ్యాంకులకు లైసెన్స్‌లు ఇవ్వొద్దు.

నేడు ఎస్‌జీఎఫ్ క్రీడలపై సమావేశం

కల్లూరు: కల్లూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పోటీల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్య దర్శి ఎం.చెన్నారెడ్డి, పీఈటీ పి.వీరరాఘవయ్య తెలిపారు. ఈసమావేశంలో మండలపరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఫిజికల్ డైరక్టర్లు, పీఈటీలు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు. తేదీలు నిర్ధారించేందుకు ఈసమావే శాన్ని ఏర్పాటుచేశామని వారు తెలిపారు.

నవరాత్రుల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

● డీజేకు అనుమతిలేదు: కల్లూరు ఏసీపీ రాజేష్

సత్తుపల్లిరూరల్: వినాయక చవితి ఉత్సవాల్లో డీజేకు పర్మిషన్లు లేవని, నూత నంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహాల సమాచా రాన్ని ముందుగానే అందించాలని, ఉత్సవా ల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కల్లూరు ఏసీపీ బల్లా రాజే ష్ అన్నారు. సోమవారం సత్తుపల్లి పోలీస్‌స్టే షన్‌లో సీఐ వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీల సమా వేశంలో ఏసీపీ రాజేష్ మాట్లాడుతూ ఈ ఏడాది జరిగే గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారిపైనైనా చట్టపర మైన చర్యలు తీసుకుంటామన్నారు. పండు గకు ముందురోజులోపే విగ్రహాల ఏర్పాటు, మైక్ పర్మిషన్లు తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయవద్దన్నారు. చర్చిలు, మసీదులు, పాఠ శాలల పక్కన విగ్రహాలను పెట్టవద్దని, దీని వల్ల ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఉత్స వాల్లో డీజేకు అనుమతులు ఇవ్వడంలేదని, ఎవరైనా అతిక్రమించి డీజేలు పెడితే వాహ నంతోపాటు డీజే సిస్టమ్‌ను సీజ్‌చేసి నిర్వా హకులపై కేసులు పెడతామన్నారు. నిమ జ్జనం రోజు ఉపయోగించే వాహనాలకు తప్పనిసరిగా పత్రాలు ఉండాలని, వాహనం నడిపే డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాల న్నారు. పట్టణంలో భారీ సెట్టింగులతో ఏర్పాటుచేసే విగ్రహాల వద్ద నిఘా ఉంచా లని, దొంగతనాలు జరగకుండా తాత్కాలి కంగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకోవా లని నిర్వాహకులకు సూచించారు. ప్రధాన రహదారులు, కూడళ్లలో విగ్రహాలను ఏర్పాటు చేయకూడదన్నారు. దీనివల్ల ప్ర యాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడతారన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎస్సైలు వసంత్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఎస్సై రాజు, సత్తుపల్లి పట్టణ, మండలం లోని వివిధ గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహ కులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్, సీఐ రమేష్

కల్లూరులో: వినాయక చవితి ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్నందున గ్రామాల్లో ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టప రంగా చర్యలు తీసుకుంటామని సత్తుపల్లి రూరల్ సీఐ మడత రమేష్ తెలిపారు. కల్లూరు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావే శాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వినాయక చవితి ఉత్స వాల్లో అన్ని శాఖలకు సంబంధించిన అను మతులను తప్పనిసరిగా తీసుకోవాలని ఉత్సవ కమిటీలను, భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై డి.పవన్‌కు మార్, హెడ్‌కానిస్టేబుళ్లు జర్పుల వెంకటే శ్వర్లు, పుల్లయ్య, కృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అభయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ



వెంకటనర్సమ్మ (ఫైల్) ఫొటో

పెనుబల్లి: మండల పరిధిలోని కారాయి గూడెం గ్రామానికి చెందిన నరుకుళ్ల వెంకట నర్సమ్మ(85) సోమ వారం మృతిచెందగా ఆమె నేత్రాలను అభయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించి ఖమ్మం నేత్రని ధికి పంపారు. ఆమె కుమారులు నరుకుళ్ల రాధాకృష్ణ, రమేష్, చంద్రమోహన్‌లను సంప్రదించి నేత్రాలను నేత్రనిధికి పంపారు. ఈ కార్యక్రమంలో అభయ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అన్నపురెడ్డి సుంకయ్య, కార్యదర్శి చలమాల నరసింహారావు, బైరెడ్డి రాఘవ రెడ్డి, ముక్కర భూపాల్‌రెడ్డి, షేక్‌బాషా, వివి ధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు స్థానిక ఎంపీటీసీ నరుకుళ్ల ఉష, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నీలాద్రీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

పెనుబల్లి: సోమవారం అమావాస్య సూర్యగ్రహణం కావడంతో నీలాద్రీశ్వర ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం శివుడికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వ హించారు. ఈకార్యక్రమానికి అర్చకులు ఆదిత్య శర్మ, ఆలయ ఈవో పాకాల వెంకట రమణ ఆలయ కమిటీ ఛైర్మన్ చింతనిప్పు స త్యనారాయణ, కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేశారు.

రావిచెట్టుకు ప్రత్యేక పూజలు



రావిచెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు

కల్లూరు: శ్రావణమాసం ముగింపురోజైన సోమవారం అమావాస్య కావడంతో కల్లూరు మండలం గోపాలదేవబోయి నపల్లి గ్రామంలో మహిళలు రావిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీడీబీపల్లి గ్రామంలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని రావిచెట్టుకు తెల్లదారం పసుపు, కుంకుమలతో తోరణాలు కట్టారు. అమావాస్య సోమ వారం కావడంతో మహిళలు రావిచెట్టుకు పూజలు నిర్వహిస్తే అదికరెట్లుగా సౌభాగ్యం, కోర్కెలు నెరవేరుతాయని విశ్వాసం. పాడిపంటలు కళకళలాడుతాయి, పసుపు, కుంకుమలతో మహిళలు వర్ధిల్లాలని పూజలు చేశారు. సోమవారం తెల్లవా రుజాము నుంచే మహిళలు రావిచెట్టు వద్దకు చేరుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు లక్ష్మి, దుర్గా, సరిత, రజని పాల్గొన్నారు.

లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి: అదనపు డీఎంహెచ్‌వో

కల్లూరు: పిల్లలకు ప్రాణాంతకమైన వ్యాధుల బారి నుంచి రక్షిం చేందుకు గాను ప్రజా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం లక్ష్య సాధనలో ముందుకు సాగుతు న్నట్టు కల్లూరు డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎల్.భాస్కర్‌నాయక్ తెలిపారు. స్థానికంగా తెలంగాణ గ్రామర్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలిం చారు. కల్లూరు మండలంలో ఇప్పటివరకు 4486 మంది పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ టీకాలు వేశామని స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి దాసరి మాధవి తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర, సీహెచ్‌వో రేవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీహెచ్. అబ్బాస్‌హసన్, పరిపాలనాధికారి జక్కంపూడి రమాదేవి, ఎండీ.అ యూబ్, సీహెచ్‌వో రేవతి, సూపర్‌వేపర్లు పెదపుల్లయ్య, రమణ, వెంకటనారాయణ, ఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న భాస్కర్‌నాయక్

మహిళల ఆత్మరక్షణ కోసమే షీటీంలు: కృష్ణయ్య

కల్లూరు: మహిళల ఆత్మరక్షణకోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో షీటీమ్‌లు సేవలు అందిస్తున్నాయని షీటీమ్ బృందం సభ్యులు డి.కృష్ణయ్య, సర్దార్‌సింగ్ తెలిపారు. కల్లూరులోని ఉష్షశ్రీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం మహిళలపై జరుగుతున్న వేధింపులపై అవగాహన కల్పించడంపై సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా షీ టీమ్ బృందం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థినులు, యువతులపై ఆకతాయులు వేధింపులకు పాల్పడినట్లయితే తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మార్తా నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థినులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కళాశాలలో షీటీమ్ అవగాహన సదస్సు

రెండున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

సత్తుపల్లి రూరల్: రెండున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద సోమవారం పౌరసర ఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. సత్తుపల్లి పౌరసరఫరాల శాఖ ఇన్‌చార్జ్ డీటీ మురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఓంకార్ అనే బియ్యం వ్యాపారి జూలూరుపా డు మండలంలో రెండున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలుచేసి తలసాని సాయికి చెందిన ఆటోలో సత్తుపల్లి మండలం యాతాలకుంట మీదుగా తరలిస్తుండగా రేగ ళ్లపాడు అటవీ ప్రాంతంలో బియ్యం పట్టు కున్నట్టు తెలిపారు.

దళితులకోసం భూములు కొనుగోలు చేస్తాం: తహసీల్దార్

పెనుబల్లి: దళితులకు పంపిణీ చేసేందు కు ప్రభుత్వం భూములను కొనుగోలు చేస్తోందని, ఇందుకోసం భూములు విక్ర యించే రైతులు, రెవెన్యూ అధికారులకు తెలి యజేయాలని తహసీల్దార్ టి.శ్రీనివాస్ తెలి పారు. సోమవారం పెనుబల్లి మండలపరిష త్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం దళితులకు మూడు ఎకరాల భూపం పిణీకోసం రైతులు భూములను విక్రయిం చేందుకు సిద్ధంగా ఉన్నట్టయితే రెవెన్యూ కార్యాలయంలో, రెవెన్యూ సిబ్బందిని కానీ సంప్రదించాలన్నారు. మండాలపాడు, ఏరు గట్ల, అడవిమల్లెల గ్రామాల్లో 105 డబుల్ బెడ్ రూం ఇళ్లకు స్థలాలను సేకరించామని, త్వరలోనే నిర్మాణాలు ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ పథకంలో ఇళ్లు నిర్మించుకొని బిల్లులు తీసుకోని లబ్ధిదారుల్లో అర్హులైన వారికి బిల్లులు వెంటనే చెల్లిస్తామని తెలి పారు. మండలపరిధిలోని అన్ని చెరువుల్లో ప్రభుత్వం చేపలపెంపకానికి చేప పిల్లలను సరఫరా చేస్తోందని, ఈఅవకాశాన్ని మత్స్య కారులు వినియోగించుకోవాలన్నారు. ఎన్నా ర్‌ఈజీఎస్ ఏపీవో పద్మయ్య నాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు కూలీలకు చెల్లిం చాల్సిన పాతబకాయిలకు సంబంధించిన బిల్లులు చెల్లించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యా యన్నారు. ఐకేపీ ఏపీఎం నాగపుల్లారావు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల్లో అర్హత ఉన్న సంఘాల్లో ఒక్కొక్క సభ్యుడికి రూ.లక్ష చెల్లిం చేందుకు రూ.10 కోట్లు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీపీ చీకటి బేబీ శకుంతల, జడ్పీటీసీ సభ్యురాలు వాంకుడోతు రజిత, వైస్ ఎంపీపీ చెక్కిలాల లక్ష్మణరావు, ఎంపీడీవో ఆర్వీ సుబ్రహ్మణ్యం, ఈవోఆర్డీ నాగేశ్వరరావు అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



మండలపరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	జయ జానకీ నాయక
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	కాటమరాయుడు

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

గుళికలు వేసిన పంటను తిని ఏడు పశువుల మృతి

● మూడు పశువుల పరిస్థితి విషమం ● పశువులకు బీమా చేయలేదు

సత్తుపల్లి రూరల్: మొక్కజొన్న పంటకు వేసిన గుళికలు తిని పశువులు మృతిచెందిన ఘటన సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో సోమవారం వెలుగుచూసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామానికి చెందిన మట్టా పోతురాజు బుగ్గపాడులో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని సీడ్ మొక్కజొన్న సాగు చేస్తున్నాడు. పంటకు చీడ, పీడలు రాకుండా గుళికలను వేశాడు. ఆదివారం సాయంత్రం బుగ్గపాడు గ్రామానికి చెందిన వీరంకి శేషుకు సంబంధించిన నాలుగు పశువులు, పర్సా చెన్నారావుకు చెందిన రెండు, మిద్యా దమయంతికి చెందిన రెండు, పలగాని మధు, కృష్ణారావుకు చెందిన ఒక్కొక్కటి మొత్తం పది పశువులు కనిపించకుండా పోయాయి. ఆదివారం సాయంత్రం పశువుల యజమానులు వాటిని వెతుకుతుండగా మట్టా పోతురాజు పొలంవద్ద ఏడు పశువులు మృతిచెంది కనిపించాయి. మిగిలిన మూడింటికి వైద్యం అందిస్తున్నారు. వాటి పరిస్థితి కూడా విషమంగా ఉందని ఎమ్‌ఏహెచ్‌వో ఉమాకుమారి తెలిపారు. ఇంతవరకు పశువులకు బీమా చేయించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయం చేయాలని వేడుకుంటున్నారు.



మృతి చెందిన పశువు, గుళికలు వేసింది ఈ మొక్కజొన్న చేలోనే ..

క్రీమిలేయర్‌ను ఎత్తివేయాలి: బీసీ సబ్ ప్లాన్ నాయకులు

వైరా: దేశంలో సగభాగంగా ఉన్న బీసీ జనాభా మేరకు క్రీమిలేయర్ ఎత్తివేయాలని బీసీ సబ్‌ప్లాన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆమేరకు బీసీ సబ్‌ప్లాన్ జిల్లా కార్యదర్శి మేరుగు సత్యనారాయణ, పలువురు నాయకులు సోమవారం తహసీల్దార్ కోట రవికుమార్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని అన్ని మండలాల్లో బీసీ ఏబీసీడీ గ్రూపులుగా సర్టిఫికెట్లు ఇస్తున్నారని, ఇవి కేవలం రాష్ట్ర విద్యా, ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితమవుతున్నాయని, కేంద్రప్రభుత్వ సర్వీస్‌ల్లో పరిగణలోకి రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు.. వెంటనే క్రీమిలేయర్‌ను ఎత్తివేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. 1993 సెప్టెంబర్ 13 ప్రకారం అందరికి ఓబీసీ సర్టిఫికెట్లు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరావు, గుమ్మా నర్సింహారావు, రుద్రాక్షల నర్సింహాచారి, కృష్ణమాచారి, దంతోజు వెంకటాచారి, షేక్.మస్తాన్‌వలి పాల్గొన్నారు.

తరగతి గదులు, ఉపాధ్యాయ పోస్టులు మంజూరుచేయాలి

మధిర: చిలుకూరు యూపీఎస్ పాఠశాలకు అదనపు తరగతి గదులు, అదనపు ఉపాధ్యాయ పోస్టులను మంజూరుచేయాలని పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కె.సునీల్‌కుమార్, సర్పంచ్ నిడమానూరి జయమ్మ, గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం ఈమేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. తమ పాఠశాలలో 180మంది విద్యార్థులు చదువుతున్నారని, ఏడుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేవని, అలాగే హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేసి ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని కోరారు.

ఆరోరోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె

మధిర: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆరోరోజుకు చేరుకుంది. సోమవారం మధిర హెడ్‌పోస్టాఫీసు వద్ద పలు గ్రామాల పోస్టల్ ఉద్యోగులు సమ్మెలో భాగంగా ఆందోళన చేసి ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు షేక్.మౌలాలి, మువ్వా రామకృష్ణ, ఆర్.రామారావు, బి.భాస్కర్‌రావు, లక్ష్మారెడ్డి, పాషా, శ్రీనివాస్, కొండలరావు, పుల్లారావు, సత్యనారాయణ, పాల్గొన్నారు.

'మిస్ట్' కళాశాలలో ఒరాకిల్ వర్క్‌షాప్

సత్తుపల్లి: మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ ఎండ్ నాలెడ్జ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఒరాకిల్ ప్రోగ్రామింగ్ విత్ ఎస్క్యూయల్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎస్ఈ, ఈసీఈ నాలుగో సంవత్సరం విద్యార్థులకు మూడు రోజుల పాటు ఒరాకిల్ కార్పోరేషన్ సంస్థ ప్రతినిధి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.కృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎండ్ కరస్పాండెంట్ చలపాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.నాగేశ్వరరావు, డీన్ కె.అమర్‌నాథ్, ఈసీఈ విభాగాధిపతి ప్రభాకర్‌రావులు పాల్గొన్నారు.

దాడి కేసులో వ్యక్తికి ఆరునెలల జైలు శిక్ష

కారేపల్లి: మండలపరిధిలోనే తవిసిబోడు గ్రామానికి చెందిన మాళోత్ నంద అనేవ్యక్తి తన తమ్ముడు మాళోత్‌వెంకటేష్‌పై కత్తితో దాడిచేసి గాయపరిచిన సంఘటనలో సోమవారం నందకు ఆరునెలల జైలుశిక్ష, మూడువేల జరిమానా విధించారు. కారేపల్లికి చెందిన కోర్టు కానిస్టేబుల్ జ్యోతిబాసు కథనం ప్రకారం... 2011లో నంద, వెంకటేష్ మధ్య భూతగాదా ఏర్పడింది. ఈవిషయంలో ఇద్దరి నడుమతీవ్రస్థాయిలో ఘర్షణ జరిగింది. దీంతో నంద తన తమ్ముడు వెంకటేష్‌ను కత్తితో దాడి చేసి గాయపరిచాడు. దీంతో నందపై కేసునమోదైంది. సోమవారం ఇల్లెందు మున్సిఫ్‌కోర్టులో జరిగిన వాదోపవాదంలో న్యాయమూర్తి జొన్నలగడ్డ శ్రీనివాసరావు నిందితుడు నందకు ఆరునెలల జైలు శిక్షతోపాటు మూడువేల జరిమానా విధించారని జ్యోతిబాస్ తెలిపారు. కేసులో పీపీగా పీపీ లక్ష్మి వ్యవహరించారు.

విమోచన దినాన్ని ప్రభుత్వం నిర్వహించాలి

వైరా: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం వైరా తహసీల్దార్ కోట రవికుమార్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. వినతి సమర్పించిన వారిలో బీజేపీ నాయకులు సంపసాల వరదరాజు, వేములనాగేశ్వరరావు, కె.ఉపేంద్రరావు, కాసుల సతీష్, ఆర్.బాబూరావు పాల్గొన్నారు.

వసతిగృహంలో వైద్యశిబిరాలు ఏర్పాటుచేయాలి

కొణిజర్ల: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా మండలంలోని సంక్షేమ వసతిగృహాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటుచేయాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి కోలా నవీన్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామంలో సోమవారం జరిగిన కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వంశీ, వెంకటకృష్ణ, గణేష్, రమేష్, రజిని, అనూష పాల్గొన్నారు.

కుర్నవల్లిలో చిరంజీవి జన్మదిన వేడుకలు

తల్లాడ: తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ప్రముఖ సినీహీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు తుపాకుల చార్వాకుడు, ముత్యాల రవికాంత్, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, గోపి, గార్లపాటి సుధి పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న దృశ్యం

తల్లాడ: తల్లాడ మండలం బాలపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం రిటైర్డ్ డీఎస్‌వో గుబ్బల రామకృష్ణారావు పలకలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని డీఎస్‌వో స్థాయికి ఎదిగానని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ప్రతి సంవత్సరం ఏడోతరగతిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించే విద్యార్థులకు తన తండ్రి గుబ్బల పేరయ్య జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ తాళ్ల జోసఫ్, వీడీసీ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, దగ్గుల రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

జబ్బుతో ఉన్న వారికి ఎంఆర్ వ్యాక్సినేషన్ వేయొద్దు

తల్లాడ: జ్వరం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయవద్దని వైద్య ఆరోగ్యశాఖ కల్లూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ సూచించారు. సోమవారం తల్లాడ మండలం రంగాపురంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తల్లాడ మండలంలో 8710మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 2,969 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. వ్యాక్సిన్ ఇంజక్షన్ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటాం ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మోతీయానాయక్, శ్రీనివాస్, రజని, సూపర్‌వైజర్ రత్నకుమార్, ఏఎన్ఎం శారద పాల్గొన్నారు.

శివాలయంలో స్వామివారికి ఘనంగా రుద్రాభిషేకం

తల్లాడ: మండలకేంద్రమైన తల్లాడలోని శివాలయంలో సోమవారం గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామివారికి ఘనంగా రుద్రాభిషేకాలు నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి స్వామి వారికి దివ్యకల్యాణ మహోత్సవం నిర్వహించారు. పోలాల అరుదైన సోమవారం అమావాస్యను పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజాము నుంచి స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ అర్చకులు కంచల సతీష్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

గ్రామస్థుల చేతిలో కొండచిలువ హతం

తల్లాడ: తల్లాడ మండలం కేశ్వాపురం గ్రామంలో సోమవారం కొండచిలువను గ్రామస్తులు హతమార్చారు. కేశ్వాపురం గ్రామంలోని వనిగండ్ల గోపాలరావు వరిగడ్డివాములో కొండచిలువ ఉండటాన్ని గ్రామస్థులు గుర్తించారు. కొండచిలువను బయటకు తీసి హతమార్చారు.

మహిళ అదృశ్యం

తల్లాడ: తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన మహిళ రెండురోజుల క్రితం అదృశ్యమైంది. అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోవిందు రాధమ్మ(50) ఇంట్లో నుంచి 19వతేదీ ఉదయం ఆరుగంటల సమయంలో బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో పరిసర గ్రామాలు, బంధువుల ఇళ్ల వద్ద గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో రాధమ్మ సోదరుడు పిన్ని వెంకటేశ్వర్లు తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశాడు.



అదృశ్యమైన రాధమ్మ (ఫైల్) ఫొటో

లెదర్ పార్కు ఏర్పాటుకు దళితుల ధర్నా

మధిర: మధిర నగర పంచాయతీ పరిధిలోని మడుపల్లిలో ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న లెదర్‌పార్కుకు నిధులు కేటాయించి వెంటనే పార్కు ఏర్పాటుచేయాలని కోరుతూ అంబేద్కర్ లెదర్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం చైర్మన్ కటుకూరి శ్యామారావు మాట్లాడుతూ 13గ్రామాల్లోని 133 మంది సభ్యులను లెదర్‌పార్కు ఏర్పాటుచేస్తామని గత 15సంవత్సరాల క్రితం ఎంపిక చేశారని, పార్కుకోసం మడుపల్లిలో 26ఎకరాలను సేకరించారని తెలిపారు. ఆతర్వాత వచ్చిన ప్రభుత్వాలు దశాబ్దన్నరగా ఇంతవరకు లెదర్‌పార్కు ఏర్పాటుచేయలేదని తెలిపారు. ప్రభుత్వం సేకరించిన స్థలాన్ని పరిశ్రమ ఏర్పాటుకోసమని లిడ్‌క్యాప్‌కు అప్పగించటం జరిగిందన్నారు. తక్షణమే స్పందించి తమకు లెదర్‌పార్కు ఏర్పాటుచేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు ఏసుపోగు బాబు, గద్దల వెంకటేశ్వర్లు, వెంపటి శ్రీనివాసరావు, కనకపూడి పెద్దవెంకయ్య, దారెల్లి నాంచారి, గంగవరపు వరలక్ష్మి, చిరపంగి జయమ్మ పాల్గొన్నారు.



మధిర తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళితులు



అభినందన సభకు హాజరైన కొండబాల, బేగ్, గడిపల్లి కవిత



ఉపరాష్ట్రపతిని అభినందిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నాసిరకం తినుబండారాల సీజ్



గోదా ములో నిల్వ ఉంచిన బిస్కట్లు, చాక్లెట్లు, కుర్‌కురేలు

ఖమ్మం క్రైం: ఖమ్మం నగరంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం 15 రకాల నాసిరకం తినుబండారాలను సీజ్ చేశారు. గాంధీచౌక్‌లోని మహిళా కళశాల వెనుక రజక వీధిలో ఒక హోల్ సేల్ దుకాణానికి సంబంధించిన గోదా ములో నిల్వ ఉంచిన బిస్కట్లు, చాక్లెట్లు, కుర్‌కురేల నాణ్యతపై సందేహం కలగ టంతో నిర్ధారణకు శాంపిళ్లను ఆహార తనిఖీ అధికారులకు పంపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ ఆంజనేయులు, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బాబూ సాహెబ్ పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

● వీడియోకాన్ఫరెన్స్‌లో డీజీపీ

ఖమ్మం క్రైం: వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ అనురాగ్ శర్మ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. వినాయ చవితి, బక్రీద్ పండుగలు ఈ ఏడాది ఒకేసారి నిర్వహించనుండటంతో బందోబస్తు కట్టుదిట్టం చేయాలన్నారు. పండుగలను శాంతియుతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు పరస్పర మతాలను గౌరవించుకుంటూ పండుగలు జరిపేలా ప్రోత్సహించాలన్నారు. ఇందుకోసం ఉత్సవ కమిటీలతో ముందుగానే సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈసందర్భంగా ఖమ్మం జిల్లాపోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ జిల్లాలో చేపట్టిన ఉత్సవ ఏర్పాట్లను డీజీపీకి తెలియ జేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

కల్తీ గుట్టు రట్టు

టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడిలో బయట పడిన వైనం

అనుమతులు లేకుండానే ఉత్పత్తి



కల్తీ పదార్థాలను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణంలో సోమవారం కల్తీ ఆహార ఉత్పత్తులు తయారు చేస్తున్న ఎంటర్‌ప్రైజెస్, కారం, పిండిమిల్లులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ సీఐ సదానిరంజన్ తెలిపిన వివరాల ప్రకారం.. సత్తుపల్లిలో ఆహార పదార్థాల కల్తీ జరుగుతోందని సమాచారం అందడంతో, జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ కరుణాకర్, సత్తుపల్లి పట్టణ సీఐ వెంకటనర్సయ్య ఆ ధ్వర్యంలో సిబ్బందితో సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారిపేట అంబేద్కర్ కాలనీలోని దయాకర్ ఎంటర్‌ప్రైజెస్, వారికి సంబంధించిన కారం, పిం డిమిల్లులపై దాడులు నిర్వహించారు. ఈ దాడు ల్లో ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకుడు కంచర్ల సాంబశివరావు వద్ద నుంచి కల్తీ చేసేందుకు ఉప యోగించే రసాయనాలు, పౌడర్‌లు, ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. కల్తీకి ఉపయోగించే బియ్యపు పిండి, పసుపు, కారం తయారు చేసే కలర్ పౌడర్‌లను స్వాధీనం చేసుకున్నారు.

అనుమతులు లేకుండానే తయారీ, విక్రయాలు

ఆహార పదార్థాలు తయారుచేసేందుకు అనుమతులు లేకుండానే మధుకర్ ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో జనరల్ స్టోర్స్‌ను నడుపుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐతెలిపారు. ఉత్పత్తులకు సంబంధించిన ప్యాకెట్లను ముద్రించి వాటిపై తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీలతో పాటు ధరలను ముద్రించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్పత్తులను తయారుచేయడమే కాకుండా అనుమతులు లేని భవనంలో నిల్వ ఉంచినట్లు తెలిపారు. మంగళవారం ఆహార భద్రత అధికారి ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించనున్నట్లు ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఫయాజ్, రియాజ్, సత్తుపల్లి పోలీసులు పాల్గొన్నారు.







కల్తీ చేసేందుకు వినియోగించే పదార్థాలు

అధిక దిగుబడి పేరుతో మోసం

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

●పెద్దమనుషుల సమక్షంలో రాజీ

అశ్వారావుపేట: నకిలీ మొక్కజొన్న విత్తనాలు సాగు చేసిన ఇద్దరు రైతులు మోసపోయారు. ఎకరానికి ఆరుటన్నులు దిగుబడి వస్తుందని సాగుచేస్తే టన్ను మాత్రమే దిగుబడిరావడంతో నష్టపోయామంటూ పట్టణానికి చెందిన కోనూరి నాగరా జు, అప్పలరాజు అనే రైతులు సోమవారం పోలీసులను ఆశ్రయించారు. విత్తనాలు సరఫరా చేసిన కంపెనీ ప్రతినిధులు ఎకరానికి ఆరు టన్నులు దిగుబడి వస్తుందని, టన్ను ఒక్కంటికి రూ.16 వేలు చొప్పున ధర ఇస్తామని, పండకపోతే రూ.50 వేలు చెల్లిస్తామని పేర్కొన్నారని వివరించారు. డిసెంబర్‌లో 11 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏపీలోని టీ నర్సాపురం మండలం, బొర్రంపాలేనికి చెందిన తోట గంగాధరరావు తమ వద్దకు వచ్చి పై ధరలకు సీడ్‌ను తిరిగి తామే తీసుకుంటామని విత్తనాలతో పాటు ఎకరానికి రూ.10వేలు పెట్టుబడి ఖర్చు ఇచ్చినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు.



రైతులతో మంతనాలు జరుపుతున్న వ్యాపారులు

కటకటాల్లోకి ఏటీఎం కేటుగాడు

ఖమ్మం క్రైం: ఏటీఎంల వద్ద నిరక్షరాస్యులను మోసం చేస్తున్న కేటుగాడిని త్రీటౌన్ పోలీసులు సోమవారం కటకటాల వెనక్కు పంపారు. తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేటకు చెందిన ప్రవీణ్ ఖమ్మంలో పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్నా డు. జల్సాలకు అలవాటు పడిన ఇతను కొంత కాలంగా ఏటీఎంలవద్ద మోసాలకు పాల్పడుతున్నాడు. ఏటీఎంల నుండి డబ్బు డ్రా చేసుకోలేని అసహాయులను బుట్టలో వేసుకొని వారి ఖాతాలనుండి డబ్బు కాజేస్తున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు మాయగాడిని త్రీటౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఇతను ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ తదితర చోట్ల ఏ టీఎంల వద్ద కాపు కాసి ఉంటాడు. అక్కడికి డబ్బు డ్రాచేసేందుకు వచ్చేవారి దృష్టిలో పడే విధంగా తచ్చాడుతుండటంతో ఏటీఎంకు నగదు డ్రా చేసేందుకు వచ్చే వారిలో నిరక్ష రాస్యులు, వృద్ధులు, తదితర డబ్బు డ్రా చేసుకునే పరిజ్ఞానం లేని వాళ్లను ఆకర్షి స్తాడు. వారంతట వారే తమకు ఏటీఎం నుండి డబ్బుడ్రా చేసి పెట్టమని సాయం కోరే విధంగా నటిస్తాడు. ఖాతాదారుల పిన్ నెంబర్ తెలుసుకుని అందులో నగదు నిల్వను గమనిస్తాడు. అందులో నుండి తనకు నచ్చినంత విత్ డ్రా కొట్టి దానిని పాజ్‌లో ఉంచుతాడు. ఎంత సేపటికీ డబ్బు బయటకు రానివ్వకుండా చూస్తాడు. ఏటీఎం మిషన్ పనిచేయటం లేదని సమీపంలోని వేరే ఏటీ ఎంకు వెళ్లాలని సూచిస్తాడు. వారు ఏటీ ఎం కార్డు తీసుకొని అలా బయటకు వెళ్లగానే పాజ్ బటన్ ఆన్‌చేసి అంతక్రితం విత్‌డ్రా కొట్టిన నగదును తీసుకొని అక్కడి నుండి ఉడాయిస్తాడు. ఈ విధంగా ఇతను గత కొంత కాలంగా తన మోసాలను కొనసాగిస్తు న్నాడు. కొద్దిరోజుల క్రితం మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద గల ఏటీఎంకు డబ్బు డ్రాచేసేందుకు వెళ్లాడు. డబ్బు డ్రా చేసిపెట్టమని కోరగా అదే రీతిలో మోసం చేసి అతని ఖాతా నుండి రూ.15 వేలు కాజేసా డు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిఘా పెట్టిన పోలీసులు సోమవారం ప్రవీణ్‌ను అరెస్ట్ చేశారు. విచారణలో అతను గతంలో జి.వీరస్వామి ఖాతా నుండి రూ. 44400, రామారావు అనే వ్యక్తి ఖాతా నుండి రూ. 21000, టి.నారాయణ ఖాతానుండి రూ.12000, ఇటీవల మహబూబ్‌అలీ ఖాతా నుండి రూ. 15000 కాజేసిన ట్లు అంగీకరించాడు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ

అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ

ఏటీఎంల వద్ద మోసాలకు పాల్పడే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీ పీ గణేష్ కోరారు. ఏటీఎంల వద్ద మోసాల కు పాల్పడుతున్న ప్రవీణ్ అరెస్ట్ సందర్భం గా సోమవారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయ న మాటాడారు.. జల్సాలకు అలవాటు పడిన గణేష్ సులువుగా డబ్బు సంపాదించేందుకు ఏటీఎం మోసాలకు పాల్పడుతున్నాడని వివ రించారు. అపరిచితులను, గుర్తు తెలియని వారిని నమ్మి వారికి తమ ఏటీఎం పిన్ నెంబర్లను చెప్పి డబ్బు డ్రా చేయమని కోరితే మోస పోయే ప్రమాదం ఉందన్నారు.. ఏటీఎం పిన్ నెంబర్లను ఎప్పటికప్పుడు మార్చుకోవాలన్నారు. సమావేశంలో త్రీటౌన్ సీఐ నాగేంద్రచారితదితరులు పాల్గొన్నారు.

సేవే లక్ష్యం.. శిక్షణే మార్గం!



(ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం/ఖమ్మం కలెక్టరేట్)

ప్రజలే సర్కారుకు చోదక శక్తి. వారికి సత్వర సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల విధి. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వినూత్న విధానానికి రూపకల్పన చేసింది. అధికారులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలని నిర్ణయించింది. విధి నిర్వహణలో ఒత్తిడిని జయించేలా..సానుకూల దృక్పథం పెంపొందేలా.. సమస్యల పరిష్కారం వంటి తదితరల విషయాలపై అవగాహన ఇవ్వాలని సంకల్పించింది. వీటిపై శిక్షణ ఇవ్వాలని యోచిస్తోంది. నేషనల్ ట్రైనింగ్ పాలసీ(జాతీయ శిక్షణ విధానం) కింద కేంద్రం తెలంగాణను ఎంపిక చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి ఇరు జిల్లాల్లో మూడు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నారు. 15 అంశాల్లో 70 ప్రభుత్వ శాఖలకు చెందిన 355 మందికి శిక్షణ ఇవ్వనున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.

- వినూత్న విధానానికి కేంద్రం రూపకల్పన
- ఈ-లెర్నింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు యోచన
- ఇరు జిల్లాల్లో 355 మంది అధికారుల చొప్పున ఎంపిక
- నేటినుంచి మూడురోజుల పాటు నిర్వహణ
- స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాల వేదిక

ఈ-లెర్నింగ్‌తో దిశానిర్దేశం

సాంకేతిక పెరుగుతున్న నేపథ్యంలో ఈ-లెర్నింగ్ విధానం సత్ఫలితాలు ఇస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో అన్ని పనులు మాన్యువల్‌గానే జరిగేవి. కాలం మారింది. పరిజ్ఞానమూ మారింది. ప్రజల అవసరాలు మారాయి. ఇలాంటి తరుణంలో ప్రజల సమస్యలు ఎలా పరిష్కరించాలి? వారికి సత్వరంగా సేవలు ఎలా అందించాలి. ఎలా చేస్తే వారి అభిమానాన్ని చూరగొంటాం ఇలాంటి అంశాలపై ఈ-లెర్నింగ్ విధానంపై అధికారులకు అవగాహన కల్పించనున్నారు. మూడు రోజుల్లో 28 గంటల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. రోజుకు సుమారు 100 మందికిపైగా శిక్షణ ఇస్తారు. ఉదయం పది గంటల నుంచి శిక్షణను ప్రారంభిస్తారు.

అమెరికా స్ఫూర్తితో..

పాశ్యాత్య దేశాలు ముఖ్యంగా అమెరికాలో ఈ-లెర్నింగ్ విధానం అమల్లో ఉంది. అక్కడి పౌరులకు ప్రభుత్వ సంస్థల నుంచి సత్వరంగా సేవలు అందుతాయి. అది కూడా గంటల వ్యవధిలోనే. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి ఇటీవలి అమెరికా పర్యటనలో ఈ విషయాన్ని గమనించి.. దేశంలో కూడా ఇలాంటి విధానాన్నే ప్రవేశపెట్టాలని సూచించడంతో అధికారులు ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు. కేంద్రం పైలట్ ప్రాజెక్టు కింద హర్యానా, అసోం, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాలను ఎంపిక చేసింది. ఇప్పటికే తమిళనాడు, అసోంలో శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయి.

ఎందుకంటే..

రోజురోజుకూ పరిస్థితులు మారుతున్నాయి. ప్రజల ఆలోచన విధానాలూ మారుతున్నాయి. ఇలాంటి తరుణంలో అధికారులు కూడా ప్రజల ఆలోచన సరళికి అనుగుణంగా మారాలని, వారికి సత్వరంగా సేవలు అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అందులో భాగంగానే శిక్షణ ఇస్తోంది. సమస్యల పరిష్కారంలో, పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో ఒత్తిడిని ఎలా జయించాలి, శాఖకు సంబంధించిన పనుల నిర్వహణ ఎలా చేపట్టాలో శిక్షణలో ప్రముఖంగా వివరిస్తారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి పెరిగి ఉద్యోగులు దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారు. సెలవులు పెడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ-లెర్నింగ్ శిక్షణ ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. కాగా శిక్షణలో ప్రతి శిక్షకుడికి యూజర్ ఐడీ పాస్‌వర్డ్ ఇస్తామని అధికారులు చెబుతున్నారు.

ఖమ్మంలో ఎస్‌బీఐటీలో...

ఖమ్మం జిల్లాలో ఎస్‌బీఐటీ కళాశాలలో ఈ-లెర్నింగ్‌పై మంగళవారం మూడు రోజులపాటు అధికారులకు శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. శాఖాధిపతుల నుంచి కీలక అదికారుల వరకు వృత్తినైపుణ్యాలు, సమస్యలు అధిగమించేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలు తదితర అంశాలపై నిపుణులు శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. తొలిరోజున ఉపాధ్యాయులు, విద్యాశాఖకు అనుబంధ రంగాల అధికారులకు, ఉద్యోగులకు శిక్షణ నిర్వహిస్తారు. 22న డివిజనల్ స్థాయి అధికారులకు, 23న ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులు ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాల్సి ఉంటుంది. ఢిల్లీలోని డీవోపీటీ సివిల్‌సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఉద్యోగులకు తరగతులను బోధించనున్నారు.

అధికారులువీరే..

ఆర్డీవోలు ముగ్గురు, రెండో శ్రేణి అధికారులు 80 మంది, తహసీల్దార్లు 20 మంది, ఎంపీడీవోలు 12 మంది, ఎంఈవోలు 20 మంది, ఎంఈవోలు 20 మంది, ప్రధానోపాధ్యాయులు 200 మంది పాల్గొంటారు. శిక్షణ పూర్తయ్యాక వచ్చే ఫలితాల ఆధారంగా మిగతా కార్యక్రమాలు నిర్వహించే అవకాశముందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

భద్రాద్రి జిల్లాలో కమిటీ ఇదే..

ఈ-లెర్నింగ్ కమిటీకి ఛైర్మన్‌గా కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు, కన్వీనర్‌గా ముఖ్య ప్రణాళికాధికారి బాలశౌరి, సభ్యులుగా డీఈవో హయగ్రీవాచారి, శిక్షణ కో-ఆర్డినేటర్‌గా లైజన్ అధికారి అశోక్, టెక్నికల్ అధికారిగా ఈ-జిల్లా మేనేజర్ లక్ష్మణ్‌రావు వ్యవహరించనున్నారు.

శిక్షణ ఇలా సాగుతుంది..

శిక్షణ అంశాలు 15, లక్ష్యనిర్దేశం 45 నిమిషాలు, వ్యక్తిగత విలువలు 70 నిమిషాలు, సమయ పాలన 60 నిమిషాలు, బృంద నిర్మాణం 60నిమిషాలు, నాయకత్వం 75 నిమిషాలు, ఒత్తిడి జయించడం 60 నిమిషాలు, భావవ్యక్తికరణ 120 నిమిషాలు, కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ 60 నిమిషాలు, ఇనిస్పిరేషన్ 75 నిమిషాలు, పర్సనల్ ప్రొఫెషనల్ ఎఫెక్టివ్‌నెస్ 60 నిమిషాలు, రైట్‌టూ ఇన్ఫర్మేషన్ 75 నిమిషాలు, కార్యాలయ నిర్వహణ 90 నిమిషాలు, లావాదేవీల నిర్వహణ 75 నిమిషాలు కేటాయిస్తారు.



కొత్తగూడెం జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించే పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల

మూడు రోజుల పాటు శిక్షణ

ఇ-లెర్నింగ్ కో-ఆర్డినేటర్, భద్రాద్రి కొత్తగూడెం

మూడు రోజుల్లో ఎంపిక చేసిన అధికారులకు 50 కంప్యూటర్లతో ఆన్‌లైన్‌తో వారి వారి పాస్‌వర్డ్, యూజర్ నేమ్‌లు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నాం. ప్రతి రోజూ 107 మందికి ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సుమారు ఎనిమిది గంటలపాటు ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నాం.. ఒక రోజు శిక్షణ తరగతులకు హాజరైన వారు మరుసటి రోజు రావాల్సిన అవసరం లేదు. రెండో రోజు ద్వితీయ స్థాయి అధికారులు, మూడో రోజు వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులు, అధ్యాపకులకు శిక్షణ ఇస్తాం.. మొదటి రోజు మాత్రం జిల్లాకు చెందిన అన్ని శాఖల ఉన్నతాధికారులతోపాటు ఆర్డీవో తహసీల్దార్, ఎంపీడీవోకు శిక్షణ తరగతులు ఉంటాయి. శిక్షణ తరగతులకు ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్‌తోపాటు డీఈఓ, ట్రైనింగ్ ఇన్‌చార్జ్ తదితరులు ఆయా అంశాలపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తాం.. శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు మంగళవారం ఉదయం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభిస్తారు. ఈ శిక్షణ తరగతులను కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తాం.



పర్యావరణ పరిరక్షణలో.. సత్యానందం

- బుజ్జిగణపయ్యల మట్టి ప్రతిమల తయారీలో దిట్ట
- ఏటా రెండు వేల విగ్రహాల రూపకల్పన.. ఈ ఏడాది కానరాని ఆదరణ



సరఫరాకు సిద్ధంగా మట్టి వినాయక విగ్రహాలు

వైరా: పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించారు బాడిశ సత్యానందం. ప్రతీఏటా మట్టి గణపయ్య విగ్రహాల తయారీలో తన వంతు పాత్ర పోషిస్తున్న ఆయన.. ఈ ఏడాది కూడా మట్టి విగ్రహాల రూపకల్పనపై దృష్టి సారించారు. వైరా సత్రం బజారుకు చెందిన సత్యానందం.. తాపీ మేస్త్రీగా జీవనం వెళ్లదీస్తున్నాడు. ప్రతీ ఏటా వినాయకచవితికి వారం రోజుల ముందు తన ఇంట్లో రెండువేలపైచిలుకు మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి వాటిని తక్కువ ధరకు విక్రయించడం ఆనవాయితీగా వస్తోంది. దాదాపు పది సంవత్సరాలుగా పండుగకు వారంరోజుల ముందే వివిధ సంస్థలు, వ్యాపార వర్గాలు మట్టి వినాయక విగ్రహాల కోసం ఆర్డర్లు ఇచ్చేవారు. దీంతో ఆయన హైదరాబాద్, ఖమ్మం, వైరాలోని పలు స్వచ్చంద సేవా సంస్థలు, ఇతర వర్గాల వారికి ఒక్కో ప్రతిమను రూ.10 చొప్పున విక్రయించేవారు. అయితే ఈ సంవత్సరం ఏసంస్థ వారు కానీ, వ్యాపారవర్గాల వారు కానీ ఇంతవరకు మట్టి వినాయక విగ్రహాల కోసం తనను సంప్రదించలేదని సత్యానందం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 25న వినాయక చవితి పర్వదినం. ఇంకా కేవలం మూడురోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో... తాను ఈ సారి కేవలం వెయ్యి విగ్రహాలను మాత్రమే తయారుచేసి భద్రపరిచాడు. వీటిని ఎవరూ తీసుకువెళ్లకపోతే.. తన కుటుంబసభ్యులతో కలిసి వినాయక చవితిరోజున వైరాలో తక్కువ ధరకు పంపిణీ చేస్తామని సత్యానందం తెలిపాడు.



తయారుచేసిన మట్టి విగ్రహంతో సత్యానందం

కంపెనీలకే ధీమా!

- రైతులకు భరోసా ఇవ్వని బీమా
- తీసుకోవడమే తప్ప తిరిగివ్వని సంస్థలు
- ఇదీ ఇరు జిల్లాల్లో 'ఫసల్ బీమా యోజన' తీరు



(ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం)

గత ఏడాది రబీలో జిల్లావ్యాప్తంగా 2,594 మంది రైతులు వివిధ బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు పొందారు. పంటలకు సంబంధించి బీమా ప్రీమియం రూ.54,55,973 చెల్లించారు. బ్యాంకుల్లో ఎటువంటి రుణాలు పొందని 102 మంది రైతులు కూడా వరి పంటకు రూ.1.20 లక్షలు బీమా ప్రీమియంగా చెల్లించారు. నీటి వనరులు వట్టిపోవడంతో ఇందులో కొంత మంది పంట నష్టపోయారు. అయినప్పటికీ వారికి సొమ్ము రాలేదు. కాళ్లు అరిగేలా తిరిగినా బ్యాంకులు పట్టించుకోవడం లేదు. కంపెనీలు కనికరించడం లేదు. ఇదీ ఫసల్‌బీమా యోజన అమలవుతున్న తీరూ తెన్ను.

ఫసల్‌బీమా యోజన పథకం నిర్వహణ ఇరు జిల్లాల్లో అధ్వానంగా మారింది. కంపెనీలు, బ్యాంకులు ప్రీమియాలు తీసుకుని ముఖం చాటేస్తున్నాయి. ప్రకృతి విపత్తులు సంభవించి పంట నష్టపోయినా ఖాతరు చేయడం లేదని రైతులు వాపోతున్నారు.

వెంటపడుతున్నాయి

ఖరీఫ్, రబీ సీజన్ ఏదైనా సరే కంపెనీలు రైతుల ఇళ్ల ముందు వాలతాయి. బీమా చెల్లించడంటూ వెంటపడతాయి. పంట నష్టపోతే రూ.లక్షలు వస్తాయంటూ ఊదరగొడతాయి. రైతుల దగ్గర్నుంచి ప్రీమియాలు వసూలు చేస్తాయి. బ్యాంకుల సంగతైతే సరేసరి. రుణాలు ఇస్తున్నప్పుడు ముక్కుపిండి ప్రీమియాన్ని వసూలు చేస్తాయి. ప్రకృతి విపత్తులు, అనుకోని సంఘటనల వల్ల పంట నష్టపోతే తూచ్ అంటాయి.

మరో పదేళ్లు పడుతుందా?

గతేడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతలు రూ. కోట్లు ప్రీమియం చెల్లించారు. బీమా కంపెనీలు ఒక్క క్లెయిమ్ కూడా పరిష్కరించలేదు. ఈ ఏడాది కూడా రైతుల నుంచి భారీగా కంపెనీలు ప్రీమియాలు వసూలు చేశాయి. ఇప్పటికే కొన్ని పంటలకు గడువు పూర్తి కాగా.. మరికొన్ని పంటలకు ప్రీమియం చెల్లించేందుకు సమయం ఉంది. గతేడాది ఎంత మంది రైతులకు బీమా సొమ్ము మంజూరైందో కంపెనీల దగ్గర కనీస సమాచారం లేకపోవడం నివ్వెరపరుస్తోంది. ఇదేంటని అన్నదాతలు ప్రశ్నిస్తే నిబంధనల సాకు చూపి కంపెనీలు తప్పించుకోవడం గమనార్హం.

గతేడాది పత్తి పంట

వాతావరణ ఆధారిత బీమా పథకం ద్వారా గతేడాది పత్తి పంటను ఎంపిక చేశారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ 7,746 రైతుల దగ్గర్నుంచి రూ.2.64 కోట్లు వసూలు చేసింది. 8,453 హెక్టార్లలో పత్తి పంటకు రైతులు ప్రీమియం చెల్లించనట్టు సమాచారం. రైతులు తమ వాటాగా రూ.1200 చెల్లించగా... ప్రభుత్వం తన వాటాగా రూ.1200 ఇచ్చింది.

వచ్చింది శూన్యం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద అగ్రికల్చర్ ఇన్స్యూరెన్స్ కంపెనీ 8,060 మంది రైతుల నుంచి రూ. 1.069 కోట్లు వసూలు చేసింది. దాదా 12 వేల హెక్టార్ల మొత్తానికి ఈ ప్రీమియాన్ని వసూలు చేసినట్టు తెలుస్తోంది. ఇందులో పెసర, మినుము, మిగతా ఆరుతడి పంటలను చేర్చారు. వాణిజ్య పంటలైన వరికి రైతు తన వాటాగా రూ.540, మిరపకు రూ.1700, పెసరకు రూ.260, కందికి రూ.280 మొక్కజొన్న రూ.500 తన వాటాగా చెల్లించారు. ఈ మొత్తం రూ.3.85 కోట్లు ఉంటుందని అంచనా.

దగా పడుతున్న అన్నదాతలు

రుణాలు ఇచ్చేప్పుడు బ్యాంకులు, ప్రీమియాలు వసూలు చేయడంలో కంపెనీలు ఎడతెగని ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నాయి. క్లెయిమ్‌లో విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడినప్పుడు రైతులు తీవ్రంగా పంట నష్టపోతున్నారు. ఇలాంటి తరుణంలో తమను ఆదుకుంటుందని బీమాకు ప్రీమియం చెల్లిస్తున్నారు. కానీ తీరా క్లెయిమ్‌ల విషయంలో కంపెనీలు, బ్యాంకులు అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో కొందరు రైతులు బీమా చెల్లించేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. గత ప్రభుత్వాల మాదిరి కాకుండా కేంద్ర ంలోని బీజేపీ ప్రభుత్వం ఫసల్‌బీమా యోజనను తెరపైకి తెచ్చినా రైతులకు ఉపయోగం ఉండటం లేదు. ఇందుకు కారణం బీమా కంపెనీలు, బ్యాంకులు వ్యవహరిస్తున్న తీరే.

సొసైటీల్లో 'ఫసల్'ను నిలిపేశాం

మండె వీరహనుమంతరావు, కొత్తగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు



నాలుగేళ్ల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఫసల్‌భీమా యోజన పథకం కింద ప్రిమియం చెల్లింపులు తీసుకోవడం లేదు. రైతులకు నేరుగా రుణాలు అందిస్తున్నాం. ఇరు జిల్లాలోని వివిధ సొసైటీలో 1.70 లక్షల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. కమర్షియల్ బ్యాంకులు మాత్రం రైతుల నుంచి ముక్కుపిండి లక్షకు రూ. ఐదువేల చొప్పున ప్రిమియం వసూలు చేస్తున్నాయి. పరిహారం చెల్లింపులో మాత్రం ముందుకు రావడం లేదు.

ప్రీమియం మాత్రం తీసుకుంటున్నారు

సాయిన్ని శ్రీనివాసరావు, రైతు కొత్తూరు



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమాయోజన పథకం మంచిది. విపత్కర పరిస్థితులు వాటిల్లినప్పుడు రైతులకు వివిధ బ్యాంకులు నష్టపరిహారం చెల్లించడం లేదు. బ్యాంకులో రుణాలు ఇచ్చి నప్పుడు ఐదు శాతం చొప్పున ఈ పథకం కింద ప్రీమియం తీసుకుంటున్నారు. నష్టం జరిగిన సమయంలో పంటకు పరిహారం చెల్లించడం లేదు.

నష్టపరిహారం చెల్లించనప్పుడు ఎందుకు ప్రీమియం చెల్లించాలి

భూక్యా బాలు, రైతు, సీతంపేట



నష్టపరిహారం చెల్లించనప్పుడు రైతుల నుంచి బ్యాంకులు ప్రీమియం తీసుకోవడం ఎందుకు? రైతుకు పరిహారాన్ని అందించినప్పుడే పథకం లక్ష్యం నెరవేరుతుంది. క్లెయిమ్‌లు చెల్లించకపోవడంతో ప్రీమియం చ్లెలంచాలంటేనే విరక్తిగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లో మాత్రం ప్రీమియాలు వసూలు చేసేందుకు కంపెనీలు, బ్యాంకులు క్యూ కడుతున్నాయి.

మహిళలకు అండ 181



ఖమ్మం కమాన్‌బజార్ : నిత్యం ఎక్కడో ఒక చోట మహిళలపై అకృత్యాలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని చట్టాలున్నా.. కఠిన శిక్షలు అమలు చేస్తున్నా... వేధింపులు ఆగడం లేదు. నిర్భయ, పోస్కో లాంటి చట్టాలు తెచ్చినా మార్పు రాషం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర సేవలందించేందుకు 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసి.. పోలీస్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేశారు. ఎక్కడైతే మహిళలు, బాలికలు ఇబ్బందులు పడుతున్నారో 181కు సమాచారం అందించిన వెంటనే పోలీసుల ఆధ్వర్యంలో రక్షణ చర్యలు జరుగుతాయి. స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను ఈ నెల 19న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈ నెంబర్ ఏర్పాటైన తర్వాత... సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో మొదటి కేసు నమోదైంది.

సలహా, సాంత్వన, రక్షణే ధ్యేయంగా...

గృహహింస, పనిచేసేచోట వేధింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, ఆడపిల్లల విక్రయం, రవాణాలను నియంత్రించేందుకు మహిళా హెల్ప్‌లైన్ 181 రూపొందించబడింది. వేధింపులకు గురైన మహిళలకు మహిళా, శిశు సంక్షేమశాఖ ద్వారా సలహాలు, సూచనలు రక్షణ కల్పించేందుకు బాధితులకు తగిన న్యాయం జరిగే వరకూ చట్టపరంగా అండగా ఉంటారు.

మైనర్లపై వేధింపులే అధికం :

లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్న వారిలో మైనర్లే అధికంగా ఉంటున్నారు.

- అత్యాచారాలు 2015లో 45, 2016లో 57, 2017లో 22 మంది ఉన్నారు. మొత్తం 124 కేసుల్లో మైనర్లు 86 మంది, మేజర్లు 38 మంది బాధితులులుగా ఉన్నారు.
- గృహహింస 2015లో 72, 2016లో 65, 2017లో 40 కేసులు నమోదయ్యాయి.
- ఈవ్‌టీజింగ్‌లో 2016లో 55, 2017లో 15 కేసులు నమోదయ్యాయి. ఇలా మొత్తం 70 కేసుల్లో 15కేసులకు మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. మిగితావి పిటీ కేసులుగా నమోదయినట్టుగా అధికారులు చెబుతున్నారు. అన్ని రకాల వాటిని నివారించేందుకు ప్రభుత్వం 181ను ప్రవేశపెట్టింది.

24గంటలు మహిళలకు అండగా '181'

రాయపూడి వరలక్ష్మి, డీడబ్ల్యూవో, ఖమ్మం



మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వం 181 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. ఈ హెల్ప్‌లైన్ 24గంటలు అందుబాటులో ఉండి మహిళల అన్యాయాలను నివారిస్తోంది. సమాజంలో ప్రతీ ఒక్కరూ మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న దాడులపై స్పందించి 181కు సమాచారం అందించాలి.

అతివలకు ఓ వరం

స్వరూపరాణి, సోషల్ కౌన్సిలర్, ఖమ్మం



ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్ప్‌లైన్ 181 మహిళలకు ఓ వరం. నిత్యం ఏదో ఒకచోట మహిళలు, బాలికలపై అన్యాయానికి గురవుతున్నారు. 181 ద్వారా రాష్ట్రస్థాయిలో అన్యాయాలపై అధికారుల నిఘా ఉంటోంది. దీంతో అన్యాయానికి గురైన మహిళలకు చట్టపరంగా న్యాయం జరుగుతోంది.

• న్యూ అప్‌డేట్



'181' మొదటి కేసు బాధితురాలికి కౌన్సెలింగ్ ఇస్తున్న ఖమ్మం అధికారి

'181'లో మొదటి కేసు నమోదు

- మూడు సంవత్సరాలుగా ప్రేమించాడు
- వివాహమైన నాలుగు నెలలకే వదిలించుకున్నాడు
- అధికారులను ఆశ్రయించిన బాధితురాలు

మహిళా హెల్ప్‌లైన్ 181 కాల్‌కు మొదటి కేసు నమోదైంది. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ నెల 19న 181 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. శారీరక, లైంగిక, ఆర్థిక హింసలకు గురైన మహిళలకు ఈ హెల్ప్‌లైన్ ద్వారా 24 గంటలు, 365 రోజులు సహాయ సహకారాలు అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ 181 హెల్ప్‌లైన్ ద్వారా ఖమ్మంజిల్లా నుంచి మొదటి కేసు నమోదుచేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలానికి చెందిన ఓ వివాహిత శనివారం 181కు ఫోన్‌చేసింది. దీంతో సోమవారం ఖమ్మంలోని మహిళా శిశు సంక్షేమశాఖలోని గృహహింస, యాక్ట్ సోషల్ కౌన్సిలర్ స్వరూపరాణి బాధితురాలిని పిలిపించి మొత్తం వివరాలు తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ఓ గిరిజన తండాకు చెందిన ఓ గిరిజన యువతితో అదే తండాకు చెందిన ఒక వ్యక్తి మూడు సంవత్సరాలుగా ప్రేమాయణం సాగించి పెద్దలను వ్యతిరేకించి ఈ ఏడాది మేలో హైదరాబాద్‌లో వివాహం చేసుకున్నాడు. అక్కడే ఒక గది అద్దెకు తీసుకుని ఉన్నారు. వైవాహిక జీవనం సజావుగానే సాగుతున్న దశలో ఒక్కసారిగా ఆ యువతి భర్త అదృశ్యమయ్యాడు. ఆమె ఇంటికి చేరుకుని జరిగిన విషయం పెద్దలకు తెలపగా వారు ఆరా తీశారు. ఆ వ్యక్తి మేనమామ ప్రొద్బలంతో వేరే ప్రాంతంలో ఉంటున్నట్టు తెలుసుకున్నారు. వివాహం జరిగిన నాలుగు నెలలకే ఆమెకు అన్యాయం చేయడంతో 181కు కాల్ చేసింది. స్పందించిన పోలీసులు డీవీ యాక్ట్ కింద ఐసీడీఎస్ కార్యాలయానికి పంపించారు. తనకు జరిగిన అన్యాయాన్ని ఐసీడీఎస్ కార్యాలయంలో సోషల్ కౌన్సిలర్ స్వరూపరాణికి రాతపూర్వకంగా వివరించింది. ఫిర్యాదు తీసుకున్న ఆమె తక్షణం న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

నకిలీ అకాడమీలు..

కాసుల డిగ్రీలు

● పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న సెంటర్లు ● మోసపోతున్న నిరుద్యోగులు

● సంస్థలపై అజమాయిషీ కరవు?

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం), ఎడ్యుకేషన్: ఇతర రాష్ట్రాలకు సంబం ధించిన యూనివర్సిటీల పేరుతో ఖమ్మం పట్టణంలో కుప్పలుతెప్పలుగా అకాడమీలు, ఎడ్యుకేషన్ సెంటర్లు వెలుస్తున్నాయి. పెద్ద పెద్ద బోర్డులు పెట్టి అందమైన భవనాలతో చదువు కొనుక్కునే వారిని ఆకర్షిస్తున్నారు. కష్టపడి చదవకుండా సులభంగా డిగ్రీలు పొందవచ్చని, పరీక్షల నిర్వహణ అంతా తామే చూసు కుంటాం... కేవలం పరీక్షకు హాజరైతే చాలు అని సొమ్ము లు గుంజుతున్నారు. ఇలా అడిగినంత ఇచ్చి చేతికి డిగ్రీలు రాకపోవ డంతో కొంతమంది లబోదిబోమని పోలీసు లను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల వైరారోడ్డులో వెలిసిన విజ్ఞాన భారతి విద్యఅకాడమీ పేరుతో డిగ్రీపట్టా ఇస్తామని ఒక్కొక్కరి నుంచి రూ.30నుంచి 50వేల వరకు వసూలు చేసిన విషయం తెలిసిందే. ఈ సంర్భంగా సదరు మాయ గాళ్లు ప్రతిరోజు క్లాసులకు హాజరు కావాల్సిన అవసరం లేదు. ఏడాదిలోగా కావాల్సిన డిగ్రీఇస్తామంటూ నమ్మబలి కారు. జిల్లా నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా కొంతమంది నిరుద్యోగులతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు సైతం పదోన్నతుల కోసం సొమ్ములు చెల్లించారు. అయితే సొమ్ము తీసుకున్న సదరు మాయగాళ్లు ఆతర్వాత బోర్డు తిప్పేశారు. విష యం వన్‌టౌన్ పోలీసులకు చేరింది. పోలీసుశాఖ దీనిపై విచారణ ప్రారంభించింది. ఇలాంటి అకాడమీలు జిల్లాలో అనేకం ఉన్నట్లు సమాచారం. పది, ఇంటర్, డిగ్రీ, పాలి టెక్నిక్, ఎంబీఎ, ఎంసీఏ, అగ్రికల్చర్ డిగ్రీ, ఇతర సాంకేతిక టెక్నికల్ కోర్సులకు సంబంధించి మెమోలు ఇస్తామని జాయిన్ చేసుకుంటున్నారు. ఆయా కోర్సుల కాలపరిమి తికి అనుగుణంగా వేలాది రూపాయలు గుంజుతున్నారు. తరగతులకు రాకపోయినా, హాజరు వేసుకోవడం, పరీక్షల సమయంలో ఇతర రాష్ట్రాలతోపాటు జిల్లాలో అనుకూలం గా ఉన్న సెంటర్లు వేయించి కాపీయింగ్ ద్వారా పరీక్షలు రాయించడం, దూరవిద్య చదువుల పేరుతో దందాలు



ఖమ్మం ఇటీవల అధికారులకు చిక్కిన నకిలీ సంస్థ

నడిపిస్తున్నారు. కొంతమంది వివాహాల కోసం, ప్రతిష్ట కోసం పదోన్నతుల కోసం ఇలా ఎవరికి అవసరానికి అను గుణంగా వారు డబ్బులు పెట్టి ఇలాంటి డిగ్రీలు కొనుగో లు చేస్తున్నారు. అయితే ఇందులో కొన్ని చెల్లుబాటు అవుతుండగా మరికొన్ని చెల్లుబాటు కానివి ఉన్నాయి. యూజీసీ గుర్తింపు ఉన్నవి కొన్ని మాత్రమే ఉండగా అనుమతులు లేకపోయినా గుర్తింపు ఉన్నట్టు తప్పుడు రిజిస్ట్రేషన్లు చూపించి మోసం చేస్తున్నవి చాలానే ఉన్న ట్లు సమచారం. వాస్తవానికి విద్యా అకాడమీలు ఏర్పాటు చేయాలన్నా, అనుబంధ సెంటర్లు పెట్టాల న్నా రిజిస్ట్రేషన్ శాఖతోపాటు విద్యాశాఖ, నగరపాలక సంస్థ నుంచి అను మతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి అను మతులు లేకుండా కేవలం యూనివర్సిటీ అనుమతి ఉం దంటూ నామమాత్రపు పత్రాలతో అకాడమీలు తెరిచి కొందరు విద్యావ్యా పారాలు సాగిస్తున్నారు. గతంలో ఉద్యోగోన్నతుల కోసం నకిలీ బీఈడీ, ఎంఈడీ సర్టిఫికె ట్లు పెట్టి జిల్లాలో ఉద్యోగాలు కోల్పోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు సైతం ఉన్నారు. ఉద్యోగంలో ఉన్న తల్లిదం డ్రులు మరణిస్తే వారసత్వ ఉద్యోగాలు పొందేందుకు కూడా కొందరు అడ్డదారిలో అనుమతిలేని డిగ్రీలు కొనుగో లు చేసి ఆయా శాఖల అధికారులకు అందించి పదోన్న తులు పొందుతున్నారు. ఖమ్మంతోపాటు కొత్తగూడెం, ఇతర పట్టణాల్లోనూ ఈ తరహా విద్యాఅకాడమీలు, సెం టర్ల దందా సాగుతోంది. ఇప్పటికైనా పోలీసు, విద్యాశాఖా ధికారులు ఈ అకాడమీల అను మతులపై ఆరాతీస్తే అసలు విషయం బహిర్గతమవుతుంది. మోసపోయిన తర్వాత కేసులు నమోదు చేసేకంటే ముందుగానే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇలాంటి అకాడమీలను తనిఖీచేయాలని పలువురు నిరుద్యోగులు సూచిస్తున్నారు.

నోటీసులిస్తున్నాం

డీఈవో విజయలక్ష్మీబాయి



జిల్లా కేంద్రమైన ఖమ్మంతోపాటు ఇతర చోట్లఉన్న ఎడ్యుకేషన్ అకాడమీలకు నోటీసులిస్తున్నా మని డీఈవో విజయలక్ష్మీబాయి పేర్కొ న్నారు. వాస్తవానికి రిజిస్ట్రేషన్ శాఖ లో రిజిస్ట్రేషన్ చేసుకొని, విద్యాశాఖ అను మతి పొందాలని తెలిపారు. ఎక్కడైనా మోసపూరిత అకాడమీలు ఏర్పాటుచేసి డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనుమతి లేని అకాడమీలపై చర్యలు తీసుకుంటాం

ఖమ్మం ఏసీపీ గణేష్



అనుమతిలేని విద్యా అకా డమీల విషయంలో పోలీ సుశాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఖమ్మం ఏసీపీ పీవీ గణేష్ పేర్కొన్నారు. ఇలాంటి అకాడమీలపై ఇప్పటికే ఖమ్మంలో ఫిర్యాదులు వచ్చాయని, వాటిపై విచారణ చేస్తున్నామని తెలిపారు. ఇంకా ఇతర అకాడమీల విషయంలో కూడా శాఖా పరంగా వివరాలు సేకరించి తప్పుడు పద్దతుల్లో నడిపిస్తుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పారి'శుద్ధ' దోపిడీ

● అక్రమాలకు అడ్డాగా పంచాయతీలు

● సామగ్రి పేరుతో నిధుల స్వాహా! ● ప్రతి సీజన్‌లోనూ ఇదే తంతు..

● క్షేత్రస్థాయిలో కనిపించని పారిశుధ్య నిర్వాహణ

● గ్రామాల్లో పెరుగుతున్న జ్వరాలు, వ్యాధులు

(ఆంధ్రజ్యోతి-ఖమ్మం)

గత ఏడాది డెంగ్యూ, విషజ్వరాలతో జిల్లా అతలాకుతలమైంది. ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇందుకు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడమే కారణమన్న విషయం బహిరంగ రహస్యమే.. వర్షాకాలంలో పంచాయతీల్లో పారిశుధ్య సమ స్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలుచేప ట్టాలి. బ్లీచింగ్, సున్నం, ఫినాయిల్, వంటి వాటిని ఉపయోగించి దోమ లు, అంటు వ్యాధులు ప్రబ లకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ప్రకారం జిల్లాలోని పంచాయతీల్లో ఏటాపారిశుధ్యం కోసం సుమారు రూ.కోట్లలోనే ఖర్చుచేస్తున్నారు. కానీ ఈ నిధు ల వినియోగంలో రికార్డులు తారుమా రుచేసి నిధులు స్వాహాచేస్తున్నట్టు ఆరోపణలు వి నిపిస్తున్నాయి. జిల్లాలోని చాలా పంచాయతీల్లో పారిశుధ్యం పేరుతో నిధుల స్వాహా జరుగుతున న్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పంచాయతీలకు రూ.40కోట్లు...

జిల్లాలోని 427పంచాయతీలకుగాను జనాభా ఆధారంగా నిధులను కేటాయించారు. ఇటీవల ఆర్థిక సంఘం నుంచి రూ.23కోట్ల వరకు నిధులు రాగా ఆయా నిధులను జనాభా ఆధారంగా కేటా యిస్తే ఒక్కోక్కరికి రూ.208లు వినియోగించాల్సి ఉంటుంది. వాటితో పాటుగా జిల్లాలోని చిన్న, పెద్దపంచాయతీల్లో పన్నులరూపంలో రూ.18కోట్ల నిధులు సమకూరుతాయి. అయితే ఆయా నిధు ల్లో 50శాతం పంచాయతీ కార్మికుల వేతనాలకు పోగా మిగిలిన నిధుల్లో అత్యధిక శాతం పారిశు ద్యం కోసం వినియోగించాల్సి ఉంటుంది. కానీ ఆయా నిధుల్లో చాలా వరకు పక్కదారి పడుతు న్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు చేయకుండానే చేసినట్టుగా చూపించి కొందరు నిధులు స్వాహా చేస్తు న్నారన్న ఆరోపణలున్నాయి. ఇక ఎమ్మెల్యేనో, ఎంపీ, మంత్రో గ్రామంలో పర్య టిస్తే వీఐపీ టూర్ పేరుతో అదనంగా బిల్లులు డ్రాచేస్తున్నట్టు తెలిసింది. వీఐపీ వచ్చిన సమ యంలో కాల్వలు శుభ్రం చేయడం, సున్నం బ్లీచిం గ్ చల్లడం చేస్తుంటారు. ఇందుకోసం అదనపు కార్మికులను వినియోగించినట్లు లెక్కల్లో చూపు తున్నట్లు ఆరోపణలున్నాయి.

పెద్ద పంచాయతీల్లోనే అత్యధిక అక్రమాలు..?

జిల్లాలోని కల్లూరు, వైరా, నేలకొండపల్లి, పెద్ద తండా వంటి మేజర్ పంచాయాతీల్లోనే ఈ తరహా అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఎందు కంటే అక్కడ బడ్జెట్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఇష్టానుసా రంగా ఖర్చు చూపినా అడిగేవారుండరని పలువు రు వ్యాఖ్యానిస్తున్నారు. మేజర్ పంచాయతీల్లో సాధారణ బడ్జెట్ రూ.లక్షల్లోనే ఉంటుంది. ఇదం తా ఆయా పంచాయతీల పరిధిలోని పన్నుల



రూపంలో వస్తుంది. ఇందు లో 50శాతం అక్కడ పనిచేసేవారికి పోను మిగిలిన నిధులను పారిశు ధ్యం కోసం, కాలువలు శుభ్రం చేసేందుకు, రోడ్లు బాగుచేసేందుకు, తాగునీటి అవసరాలకు ఉప యోగించాలి. కాగా ఆయా నిధుల్లో కొందరు కార్య దర్శులు, ఈవోపీ ఆర్‌డీలు కుమ్మక్కై నిధులు స్వా హా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీకి మూడు నెలలకు ఐదు బస్తాల సున్నం, బ్లీచింగ్ అవసరమైతే రెండు బస్తాలే కొ నుగోలుచేసి లెక్కల్లో మాత్రం ఐదుబస్తాలు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫినాయిల్, ఫాగింగ్‌లోనూ ఇదే పరిస్థితి కనిపి స్తోంది. అసలు ఫాగింగ్ చేయకపోయినప్పటికీ లెక్కల్లో మాత్రం చేస్తున్నట్టు పేర్కొంటున్నారు.

ఫాగింగ్ కరువు!

చిన్న పంచాయతీల నుంచి మొదలుకుని పెద్ద పంచాయతీల వరకు ఎక్కడా కూడా పారిశుధ్య నిర్వాహణ సక్రమంగా ఉండడంలేదు. చిన్న పంచాయతీల్లో సైతం ఏడాదికి రూ.లక్షల్లో పారి శుధ్యం కోసం ఖర్చుచేస్తుంటా రు. కానీ గ్రామాల్లో పెరుగుతున్న మలేరి యా, డెంగ్యూ, విషజ్వరా లను అరికట్టలేకపోతున్నారు. చాలా గ్రామాల్లో ఇళ్ల మధ్యనే నీళ్లునిలుస్తున్నాయి. కాల్వల్లో మురుగు పేరుకుపోతోంది. ఫాగింగ్ కూడా సక్ర మంగా చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. మండలానికి రెండు నుంచి మూడు మాత్రమే ఫాగింగ్ మిషన్లు ఉండటంతో వాటితో అన్నీ గ్రామాల్లో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడు తోం ది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పంచాయ తీల్లో పారిశుద్ధ్యంపై దృష్టిసారించి వ్యాధుల నుం చి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

- జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి

పారిశుద్ధ్య నిర్వహణలో ఎక్కడా వెనుకంజ వేసే ప్రసక్తిలేదు. స్వయంగా గ్రామాల్లో తిరిగి మరీ పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ చేస్తున్నాం. ఎక్క డైనా పారిశుధ్య లోపం ఉన్నట్టుగా అని పించినా, నిధుల విషయంలో ఎక్కడైనా అక్రమాలు జరిగి నట్టుగా తెలిస్తే సమాచారం అందించండి. ఇలాం టి సంఘటనలపై ఫిర్యాదుచేస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

ఉత్సాహంగా నవోదయ క్రీడోత్సవం



క్రీడోత్సవాల సందర్భంగా క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్

వర్గల్: వర్గల్ జవహార్ నవోదయ విద్యాలయం విద్యార్థులు కేరింతలు, అరుపులు, చప్పట్లు, కేకల మధ్య విద్యాలయం ప్రాంగణం మార్మోగింది. ఉల్లా సంగా ఉత్సాహభరితంగా నవోదయలో క్రీడోత్సవం ఉరకలేసింది. వర్గల్ జవ హర్ నవోదయ విద్యాలయంలో క్లస్టర్ లెవల్ బాల్‌గేమ్స్ సోమవారం ఘనం గా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా విద్యాలయంలో అరంభ వేడుక లు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా నవోదయ విద్యాల యాల సమితి మాజీ డిప్యూటి కమిషనర్ శఠగోపన్ హాజరైనారు. ముందుగా రాష్ట్రంలోని 9 జిల్లాల నవోదయ విద్యాలయాల నుంచి వచ్చిన క్రీడావిద్యా ర్థులు కవాత్తు నిర్వహించి వందన స్వీకారం చేశారు. అనంతరం క్రీడ జ్యోతిని వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు.

కొమ్మనాపల్లి హెచ్‌ఎం సస్పెన్షన్

దుమ్ముగూడెం: భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలంలోని కొమ్మనాపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డిబన్సీ లాల్‌పై సస్పెన్షన్ వేటు వేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్‌సీహెచ్ హయ గ్రీవాచార్యులు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 15న పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరపకుండా హెచ్‌ఎం గైర్హాజరైన విష యాన్ని 'ఆంధ్రజ్యోతి' ఈనెల 16న వెలుగులోకి తీసుకొచ్చింది. స్పందించిన మండల విద్యాశాఖాధికారి సున్నం సమ్మయ్య గ్రామస్థుల నుంచి రాతపూర్వక వాంగ్మూలాన్ని సేకరించి డీఈవోకు నివేదికసమర్పించారు. దీని ఆధారంగా సర్వీసు నుంచి సస్పెండ్‌చేశారు. కొమ్మనాపల్లి ఏకోపాధ్యాయ పాఠశాల కావ డంతో కొనబోయినగుంపు పాఠశాల నుంచి ఉపాధ్యాయుడిని నియమించే అవ కాశముందని ఎంఈవో సమ్మయ్య తెలిపారు.

'తాలిపేరు' గేట్ల దించివేత

చర్ల: భద్రాద్రి జిల్లా చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టు గేట్లను అధికా రులు సోమవారం దించేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు పోటెత్తడంతో అధికారులు ప్రాజెక్టు గేట్లను ఎత్తేసిన విషయం తెలిసిందే. కాగా.. ఆదివారం రాత్రి నుంచి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గిపోయింది. పరిస్థితిని అంచనా వేసిన అధికారులు సోమ వారం గేట్లను పూర్తిగా దించేశారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటి మట్టం 72.10 మీటర్లు ఉంది.

'రేపటి రజకుల బహిరంగ సభను జయప్రదం చేయాలి'

మధిర టౌన్: తెలంగాణ రజక సేవాసంఘం ఆధ్వర్యంలో 23న మధిరలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆసంఘం మధిర పట్టణ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రప్రభుత్వం రజకులకు కేటాయించిన రూ.250 కోట్ల నిధులను బ్యాంకులతో సంబంధం లేకుండా రజక సొసైటీల ద్వారానే ఇవ్వాలని కోరారు. 23న మధిరలో జరిగే బహిరంగ సభలో రజకులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో గోవిందు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి'

చింతకాని: గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపితానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. మండలకేంద్రంలోని చింతకాని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ అనుబంధ సేవాదళ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సెప్టెంబర్ 2ను ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలు, నాయకులకు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు బొర్రా ప్రసాద్,కొప్పుల గోవిందరావు,కన్నెబోయిన గోపి,క ూరపాటి కిశోర్, పెంట్యాల అప్పారావు, నాగార్జున, జగన్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు స్పందన

- కలెక్టర్‌కు పలు వినతులు సమర్పించిన ప్రజలు
- టీఎఫ్‌సీ నిధులు విడుదల చేయాలని సర్పంచుల విన్నపం

మధిర టౌన్: మధిరలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ లోకేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు వినతులను కలెక్టర్‌కు సమర్పించారు. సర్పంచ్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి టీఎఫ్‌సీ నిధులు విడుదలచేయటం లేదని, గ్రామాల్లో నిర్మిస్తున్న సీసీ రోడ్లకు ఇసుక కూపన్లు అందకపోవడంతో పనులు జరగటం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ రూ.ఐదులక్షలలోపు సీసీ రోడ్ల నిర్మాణానికి ఇసుక కూపన్లు అందజేయాలని, టీఎఫ్‌సీ నిధుల్లో 20శాతం డ్రాచేసుకొనే అవకాశం కల్పించాలని కోరారు. నగర పంచాయతీలో సాదాబైనామాలకు అవకాశం కల్పించాలని మధిర నగర పంచాయతీలో విలీనమైన


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు

మడుపల్లి గ్రామస్థులు కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ రాష్ట్రంలో అన్ని నగర పంచాయతీల్లోని భూములకు సాదాబైనామాలకు ప్రభుత్వం అనుమతించలేదని వివరించారు. ఆక్రమణకు గురైన నగర పంచాయతీ స్థలాల వివరాలను వెంటనే అందజేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. పలువురు ప్రజలు ఆన్‌లైన్‌లో తమ భూములు నమోదుకాలేదని, పాస్‌పుస్తకాలు జాప్యం జరుగుతున్నాయని వినతిపత్రాలు అందజేశారు. అలాగే వీఆర్‌వోలు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసీ వినయ్‌కృష్ణారెడ్డి, ఆర్డీవో పూర్ణచందర్‌రావు, డీఆర్‌డీఏ పీడీ మురళీధర్‌రావు పాల్గొన్నారు.

వైద్యరంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం: సీపీఎం

చింతకాని: టీఆర్ఎస్ ప్రభుత్వం వైద్యరంగానికి కేటాయించిన నిధులను ఇతర పథకాలకు ఖర్చుపెట్టి వైద్యరంగాన్ని నిర్వీర్యం చేస్తోందని సీపీఎం రాష్ట్ర నాయకుడు సిమినేని రామారావు మండిపడ్డారు.. మండలకేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగానికి కొత్త పథకాలు ప్రవేశపెట్టి నిధులు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. నాగులవంచ గ్రామంలో విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వారికి మెరుగైన వైద్యం అందించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. అరకొర మందులు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు,నాయకులు వేముల నర్సయ్య,గడ్డం రమణ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఎంపీడీవో

చింతకాని: గ్రామాలలో పారుశుధ్య నిర్వహణతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీడీవో నవాబ్‌పాషా తెలిపారు. మండలపరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గాప్రమిల,పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల మరుగుదొడ్లపై అవగాహన

ఎర్రుపాలెం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఐహెచ్ హెచ్‌ఎల్ఎస్ పథకం కింద ఏర్పాటుచేయనున్న కిచన్‌షెడ్స్, టాయిలెట్స్, సోక్‌పిట్స్ నిర్మాణాలపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు సోమవారం అధికారులు అవగాహన కల్పించారు. నిర్మాణాలను త్వరితిగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీడీ కృష్ణ, సెక్రటరీలు పాల్గొన్నారు.

మైక్ సౌండ్ పెంచితే కేసులు: ఎస్ఐ ఆంజనేయులు

ఎర్రుపాలెం: వినాయక చవితి సందర్భంగా మంటపాలవద్ద మైకుల సౌండ్‌తో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పటుచేసే వారు పంచాయతీ, విద్యుత్ శాఖ , పోలీస్‌శాఖ ల నుంచి ముందస్తుగా అనుమతులను తీసుకోవాలని కోరారు. మైక్ అనుమతిని వైరా ఏసీపీ కార్యాలయంలో పొందాలన్నారు. మంటపాలవద్ద పూజా సమయంలో మాత్రమే తక్కువ సౌండ్ ఉండేల నిర్వహకులు చూడాలన్నారు. విద్యుత్ వైర్లను పటిష్టంగా ఏర్పాటుచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేసి గొడవలకు దిగి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్ఐ ఆంజనేయులు

పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్

మధిర టౌన్: పలు పాఠశాలల్లో మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్‌ను సోమవారం వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది వేశారు. మొత్తం 1291మంది చిన్నారులకు ఈ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాలాజీ, సీహెచ్‌వో పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్లు దానయ్య, బాబూరావు, భాస్కర్‌రావు, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో: మండలంలోని రేమిడిచర్ల, బనిగండ్లపాడు, ఎర్రుపాలెం తదితర గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మండల వైద్యాధికారి రాజు, వినయ్‌ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం తట్టు, రుబెల్లా నిర్మూలన టీకాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డా.రాజు, సాయిరెడ్డి, క్లస్టర్ ప్రసన్నకుమారి, హెచ్ఎస్‌వోలు వెంకయ్య, లక్ష్మీకాంతమ్మ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

శివాలయంలో ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న మల్లు నందిని

మధిర టౌన్: సోమవతి అమావాస్య సందర్భంగా మధిరలోని శ్రీమృత్యుంజయస్వామి దేవాలయంలో సోమవారం భక్తులు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సోమవారం అమావాస్య కలిసిరావడంతో ఇది అత్యంత పవిత్రమైన రోజుగా భావించి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈవిషయమై సామాజిక మాధ్యమాలు, టీవీల్లో విపరీతంగా ప్రచారం జరగటంతో పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. భక్తులకు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతోపాటు ఆలయ ఈవో దేవాలయంలో అందుబాటులో లేకపోవడంతో పూజలు కూడా ఆలస్యంగా మొదలయ్యాయి. తోపులాట జరిగింది. దేవాలయం అధికారుల తీరుపై భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు రాయప్రోలు సత్యనారాయణశర్మ, గుమ్మస్తా రాధ పాల్గొన్నారు.

మధిర-నెమలి రూట్లో బస్సు నడపాలని విద్యార్థుల ఆందోళన

మధిర: మల్లారం మీదుగా మధిర-నెమలి ఆర్టీసీ బస్‌సర్వీస్‌ను నడపాలని డిమాండ్ చేస్తూ మల్లారం క్రాస్‌రోడ్డు వద్ద సోమవారం విద్యార్థులు, గ్రామస్థులు మధిర-వైరా రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ఎంతోకాలంగా ఈరూట్లో బస్సు నడుస్తుంటే రెండునెలల నుంచి డిపో అధికారులు సర్వీస్‌ను నిలిపివేశారని, ఈకారణంగా మల్లారం, రొంపిమళ్ల, జలాముడి గ్రామాల నుంచి మధిరకు చదువుకోసం వచ్చే విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ముందుగా బస్‌పాసులు తీసుకుంటే బస్సులు నడపుతామని ప్రకటించడంతో విద్యార్థులు బస్‌పాస్‌లు తీసుకున్నారని, ఆతర్వాత బస్సులు నడపటం మానేశారని వాపోయారు. దీనివల్ల విద్యార్థులతోపాటు గ్రామస్థులు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి ఈరూట్లో ఉదయం 8గంటలకు, మధ్యాహ్నం 2.30గంటలకు, సాయంత్రం 5.30గంటలకు బస్‌సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో డిపోను ముట్టడించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అశోక్, గోవర్ధన్, కె.ఉపేంద్ర, సాయికృష్ణ, గోపి, నర్సింహ, రజని, త్రివేణి, కళ్యాణి, పవన్, భవాని, సుప్రియా, అనూష, మమత, శ్రావణి పాల్గొన్నారు.


మధిర-వైరా రహదారిపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు, గ్రామస్థులు, డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అన్నిగ్రామాల నుంచి బస్‌సర్వీసులు నడపాలి: పీడీఎస్‌యూ వినతి

మధిర డిపో పరిధిలోని అన్నిగ్రామీణ ప్రాంతాల నుంచి మధిరకు విద్యార్థులు చదువుకోసం వస్తున్నారని, రోడ్డు సౌకర్యం ఉన్న అన్నిగ్రామాల నుంచి ఆర్టీసీ బస్సులు నడపాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం డిపో మేనేజర్ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. గతంలో సర్వీస్‌లు నడిపి నిలిపివేసిన రూట్లలోనూ బస్సులు నడపాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.సురేష్, డివిజన్ కన్వీనర్ పి.గోపి, నాయకులు కె.విశ్వనాథం, సురేష్, ఎన్.వంశీ పాల్గొన్నారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

సినిమాలు

మధిర

• శాంతి	జయ జానకీ నాయక
• శ్రీలక్ష్మీ శ్రీనివాస	నేనే రాజు.. నేనే మంత్రి
• వాసవి	లై

విద్యార్థిని వేధించిన యువకుడిపై కేసు

కారేపల్లి: మండల పరిధిలోని స్టేషన్‌చీమలపాడుకు చెందిన బాదవత్ వీరన్నపై సోమవారం విద్యార్థినిపై వేధింపులకు పాల్పడుతున్న ఘటనపై కేసునమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. వీరన్న బీటెక్ చదువు మధ్యలో ఆపి జులాయిగా తిరుగుతున్నాడని ఎస్‌ఐ తెలిపారు. కారేపల్లిలో చదువుతున్న ఓ విద్యార్థినిపై వేధింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తుండటంతో విద్యార్థిని ఫిర్యాదు చేసిందన్నారు. వీరన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

సినిమాలు

వైరా- వాసవీ

లై

ఏన్కూరు- లక్ష్మీనరసింహా

లై

రిటైర్డ్ హెచ్‌ఎం మృతి

వైరా: మండలంలోని తాటిపూడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కొష్టాల గ్రామంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు డి.హైమావతి(70) సోమవారం మృతిచెందారు. దాదాపు మూడున్నర దశాబ్ధాల పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేశారు. ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికి కుగ్రామమైన కొష్టాలలోనే ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి ఇక్కడే స్థిరనివాసమున్నారు. అనేక మందిని ఉన్నతవిద్యావంతులుగా తీర్చిదిద్దారు. హైమావతి భౌతికకాయానికి టీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ లింగాల కమలరాజు, అంబేద్కర్ ప్రజాసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల రవికుమార్, న్యాయవాది దానయ్య, కనకరాజు త దితరులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

టీఎల్‌పేటలో వానరాల పట్టివేత

ఏన్కూరు: మండల పరిధిలోని టీఎల్ పేటలో సోమవారం నుంచి కోతులను పట్టడం మొదలుపెట్టారు. గుంటూరుకు చెందిన వానరాలను పట్టేవాళ్లు వాటిని పట్టి జయశంకర్ భూపాలపల్లి అడవుల్లో వదిలిపెట్టనున్నారు. గ్రామస్తులు కొన్నేళ్ల నుంచి కోతుల బెడదతో విసిగిపోతున్నారు. వానర చేష్టలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కోతులు ఇళ్లలో చొరబడి వంటపాత్రలను ఎత్తుకెళ్లటం, దుస్తులను చింపివేయటం, చిన్నారులు, మహిళలను గాయపర్చటం లాంటి సంఘటనలు చాలా జరిగాయి. ఎట్టకేలకు కోతులను పడుతుండటంతో గ్రామస్తులు ఊరట చెందుతున్నారు.

శిథిలావస్థలో చప్టా.. రైతుల్లో ఆందోళన..

చప్టా మంజూరుచేయాలని ఎమ్మెల్యేకు గ్రామస్థుల వినతి

ఏన్కూరు: మండల పరిధిలోని టీఎల్ పేట సమీపంలో రైతులు పొలాలకు వెళ్లే దారిలో చప్టా కూలేదశకు చేరుకుంది. ఇప్పటికే చప్టా ఇరువైపులా పగుళ్ల వచ్చి ఏక్షణం లోనైనా కూలిపోవచ్చు. దీంతోపాటు చప్టా పైభాగాన కూడా చాలావరకు దెబ్బతింది. ఈదారి గుండానే రైతులు పొలాలకు వెళ్తుంటారు. ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలపైన వెళ్తుంటారు. భారీ వాహనం ఏదైనా ఈ చప్టాపైనుంచి పోతే పూర్తిగా కూలిపోయే అవకాశముంది. వర్షాలు వచ్చి వరద అవకాశం ఉంటే చప్టా కొట్టుకుపోయే ప్రమాదం కూడా పొంచి ఉంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ స్పందించి చప్టా మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. దీనికితోడు చప్టాకు వెళ్లే అంతర్గత రోడ్డు సైతం గుంతలు పడి నీళ్ల నిలిచి బురదమయంగా మారి నడిచేందుకు కూడా వీల్లేకుండాపోయింది. ఇరువైపులా ముళ్లచెట్లు సైతం అల్లుకుపోయాయి. ఫలితంగా రైతులు ఈ దారి గుండా వెళ్లాలంటే అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



చప్టాగోడ కూలిపోయే దశకు చేరుకున్న దృశ్యం



చప్టా పగిలిపోయిన దృశ్యాలు

'చెరువులు వేలం నిర్వహించాలి'

కారేపల్లి: మండలంలో చెరువులు, కుంటల్లో స్థానికులు చేపలు పెంచుకునేందుకు అధికారులు వెంటనే వేలం నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. పంచాయతీల్లో ప్రతి ఏడాది వర్షాలతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరగానే అధికారులు వెంటనే వేలం నిర్వహిస్తారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయంతో పంచాయతీల్లో అభివృద్ధి పనుల కోసం వినియోగిస్తారు. ఈవిషయంపై పంచాయతీ కార్యదర్శులను వివరణకోరగా నేటికి జిల్లా అధికారుల నుంచి చేపల చెరువుల వేలం పై ఎలాంటి అనుమతులు రాలేదన్నారు.

నేత్రదానం

వైరా: లయన్స్‌క్లబ్ ప్రోత్సాహంతో వైరాలో సోమవారం మృతిచెందిన సిరిపురపు నారాయణ నేత్రాలను కుటుంబసభ్యులు దానం చేశారు. లయన్స్‌క్లబ్‌కు చెందిన పుతుంబాక కృష్ణమూర్తి, వెంకటయ్య ప్రోత్సాహంతో నారాయణ కుటుంబసభ్యులు నర్సింహారావు, నగేష్ స్పందించి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. పద్మనాభరావు ఈ నేత్రాలను సేకరించారు.

పేదలకు అండగా లయన్స్‌క్లబ్

వైరా: పేదలకు లయన్స్‌క్లబ్ అండగా నిలుస్తుందని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పుతుంబాక కృష్ణమూర్తి అధ్యక్షతన ఆదివారం రాత్రి జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడారు. ప్రతి లయన్స్ సభ్యుడు పేదప్రజలకు సహాయం చేసేందుకు ముందుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థిని దనావత్ రమ్యకీర్తికి రూ.20వేలు ఆర్థికసాయం చేశారు. శ్రీసాయి మానస చిల్డ్రన్ ఆశ్రమంలో నీటిశుద్ధి యంత్రం కోసం రూ.12వేలు అందించారు. కార్యక్రమంలో యు.శ్యాంబాబు, పి.ఉపేందర్‌రావు, ఏడునూతల బుచ్చిరామారావు, చింతనిప్పు వెంకటయ్య, నంబూరి మధు, గజ్జల కృష్ణమూర్తి, వై.రాజారావు, లగడపాటి ప్రభాకర్, నాళ్ల నాగేశ్వరరావు, మాదినేని సునీత, డాక్టర్ బాస్కర్‌రావు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్నదృశ్యం

'విద్యార్థుల చేయూతకు దాతలు ముందుకు రావాలి'

కారేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువున్న విద్యార్థులకు చేయుతనిచ్చేందుకు దాతలు ముందుకురావాలని ఎంఈవో యేసుదాసు పిలుపు నిచ్చారు. సోమవారం మండల పరిధిలోని గేటుపోలంపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులుపంపిణీచేశారు.ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైనా విద్యను అందించడం జరుగుతుందన్నారు.ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు విద్యను బోదిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారవత్‌భద్రునాయక్, విద్యార్థులకు నోట్‌పుస్తకాలును అందచేసిన ఉపాధ్యాయుడు రాందాసు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారులు లేక గ్రీవెన్స్ వెలవెల

ఏన్కూరు: ఏన్కూరు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డే కార్యక్రమం అధికారులు లేక వెలవెలబోయింది. 25శాఖల అధికారులకుగానూ కేవలం ఐదారుగురు అధికారులు మాత్రమే హాజరయ్యారు. అధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకాకపోవడంతో ప్రజల నుంచి కూడా సమస్యలపై వినతిపత్రాలు అందడం లేదు. గతంలో కూడా అధికారుల గైర్హాజరుపై కలెక్టర్‌కు ఫిర్యాదులు అందినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గ్రీవెన్స్‌డే లక్ష్యం నెరవేరకుండాపోతుంది.

వరిలో 'ఉల్లికోడు'

ఏన్కూరు: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల వ్యాప్తంగా వరిలో ఉల్లికోడు సోకినట్లు మండల వ్యవసాయ అధికారి బాలాజీ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని టీఎల్ పేట, జన్నారం గ్రామాల్లో ఆయన వరిపొలాలను పరిశీలించారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 1100ఎకరాల్లో వరినాట్లు వేశారు. ఇంకా రైతులు వరినాట్లు వేయనున్నారు. ఇప్పటికే వేసిన వరిలో ఉల్లికోడు కన్పించింది. దీని నివారణకు ఎకరాకు కార్బోఫ్యూరాన్ గుళికలు 16కిలోలు వేయాలని లేదా ఎకరాకు పెట్రాగుళికలు నాలుగుకిలోలు, వరిలో నీళ్ల బయటకు వెళ్లకుండా చూసుకొని గుళికలు వేసుకోవాలని ఏవో సూచించారు. వరినారుమళ్లలో ఒక చదరపు మీటరుకు ఉల్లికోడు కన్పించినా కార్బోఫ్యూరాన్ 160గ్రాములు చల్లాలని ఏవో తెలిపారు.



వరిని పరిశీలిస్తున్న ఏవో బాలాజీ

మంత్రి తుమ్మలకు టీఆర్ఎస్ నాయకుల పరామర్శ

వైరా: రాష్ట్ర ఆర్అండ్‌బీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును సోమవారం హైదరాబాద్‌లో వైరాకు చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలను వారు కలుసుకున్నారు. వైరా వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాదరావు, కేవీ. సుబ్బారావు, పెరుమాళ్ల కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రవర్తి తదితరులు మంత్రి తుమ్మలను పరామర్శించి పుష్పగుచ్ఛం అందించారు.

కొణిజర్ల: మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కొణిజర్ల టీఆర్ఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. తుమ్మల ఆరోగ్యం బాగుండాలని నాయకులు కోరారు. తుమ్మలను కలిసిన వారిలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు నరసింహరావు, ఆత్మచైర్మన్ బోడపోతుల బాబు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిరంజీవి, వైరా ఏఎంసీ డైరక్టర్ చల్లా మోహన్‌రావు, జిల్లా నాయకులు దొడ్డపినేని రామారావు, పాముల వెంకటేశ్వర్లు, మండల నాయకులు మీటూనాయక్, పొట్లపల్లి జిడయ్య తదితరులు పాల్గొన్నారు.





మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో వైరా, కొణిజర్ల టీఆర్ఎస్ నాయకులు

అధిక వర్షాలకు పత్తిలో యాజమాన్య పద్ధతులు

వైరా: అధిక వర్షాలకు పత్తిపైరులో నిల్చిన నీటికి చేపట్టల్సిన యాజమాన్య పద్ధతులను వ్యవసాయ కళాశాల శిక్షణ విద్యార్థినులు రైతులకు వివరించారు. మండలంలోని దాచాపురం గ్రామంలో సోమవారం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన శిక్షణ విద్యార్థినులు పత్తిపొలాల్లో క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తిపైరులో నిల్చిన మురుగునీటిని కాల్వల ద్వారా బయటకు పంపించటం, అధికంగా తేమ ఉన్న పత్తిపైరులో పైపాటుగా నత్రజని ఎరువు అయిన యూరియాను ఒక ఎకరాకు 20కిలోల చొప్పు న వేసుకోవాలని సూచించారు. అధిక తేమ వలన మొక్కలు వడలినట్లయితే మూడుగ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. విద్యార్థినులు అనూష, ఇస్రా, జ్యోత్స్న, మౌనిక, నివేదిత, ప్రణయ, రైతులు రాంరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



రైతులకు సలహాలు ఇస్తున్న శిక్షణ విద్యార్థినులు

పాలేరు పాతకాల్వకు.. నీరు విడుదల చేయండి

● మంత్రి తుమ్మలకు ఆయకట్టు రైతుల విజ్ఞప్తి



తుమ్మలకు సమస్యలు విన్నవించుకుంటున్న రైతులు

కూసుమంచి: పాలేరు జలాశయం పరిధిలోని పాతకాల్వకు నీరు విడుదల చేయాలని కూసుమంచి, నేలకొండపల్లి మండలాల రైతులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ తరలి వెళ్లి మంత్రిని పరామర్శించిన రైతులు.. నీటి విడుదలపై వినతిపత్రం అందించారు. గతేడాది ఆధునికీకరణ పనుల నేపథ్యంలో సాగు చేయలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పాలేరు జలాశయంలో 20 అడుగుల మేర నీరు నిల్వ ఉన్నందున పాత కాల్వకు వారబందీ ప్రకారం నీరు విడుదల చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు నెలలపాటు నీరు విడుదల చేసినప్పటికీ కేవలం నాలుగు అడుగుల మేర మాత్రమే నీరు అవసరమవుతుందని, సుమారు 20వేల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అన్నారు. మంత్రి తుమ్మల స్పందిస్తూ నీటి విడుదల కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. సెప్టెంబరు మొదటివారంలో పాత కాల్వ ఆధునికీకరణ పనులు పూర్తయినందున రైతులకు అంకితం చేసే కార్యక్రమానికి మంత్రి హరీ్‌శరావు రానున్నారని, ఆ సమయంలో మంత్రితో మాట్లాడి నీరు విడుదల చేసేందుకు ప్రయత్నిస్తానని తుమ్మల చెప్పినట్లు రైతులు తెలిపారు. తుమ్మలను కలిసిన వారిలో సీడీసీ ఛైర్మన్ జూకూరి గోపాలరావు, జక్కేపల్లి సొసైటీ ఛైర్మన్ చంద్రారెడ్డి, మాజీఛైర్మన్ కొత్త అంజిరెడ్డి, నలబోలు వెంకటరెడ్డి, బొక్క నర్సింహారెడ్డి, ఎన్‌వీ రెడ్డి, తదితరులు ఉన్నారు.

నాగులవంచకు కేంద్ర వైద్యబృందం

● జ్వర పీడితుల నుంచి రక్తనమూనాల సేకరణ ● వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధుల దూరమని సూచన



రక్త పరీక్షలు నిర్వహిస్తున్న బృంద సభ్యులు



ఇళ్లలో వివరాలు సేకరిస్తున్న దృశ్యం

చింతకాని: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తే విషజ్వరాలు దరిచేరవని ఎపిడమాలజీ కేంద్ర బృందం సభ్యుడు సీనియర్ టెక్నీషియన్ ఉత్తమ్‌ఉపేల అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో 12మంది సభ్యులతో కూడిన కేంద్రవైద్య బృందం సోమవారం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామంలో జ్వరపీడితులను కలిసి వారి వద్ద నుంచి సభ్యులు వివరాలు సేకరించారు. పంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు వ్యక్తిగత శుభ్రతపై ఎక్కువగా అవగాహన కల్పించాలని సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ, కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావుకు సూచించారు. స్థానిక వైద్యులు గ్రామంలో మొత్తం 200 మందికిపైగా విషజ్వరాలు వచ్చినట్లు తెలిపారు. వారిలో ఏడుగురికి డెంగ్యూ, ఒకరికి మలేరియా సోకినట్లు తెలుసుకొని, వారి రక్త నమూనాలు సేకరించి, పరీక్షించారు. స్థానిక వైద్యులు చేస్తున్న వైద్యపరీక్షల గురించి తెలుసుకున్నారు. విషజ్వరాలు సోకిన వెంటనే దగ్గరలోని ఏఎన్ఎంలను సంప్రదించి తక్షణం వైద్యచికిత్సలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. మలేరియాపై వారం రోజుల పాటు వైద్యశిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. రక్తనమూనాలను మరోసారి హైదరాబాద్ రీజనల్ ల్యాబ్‌లో పరీక్షిస్తామని, నివేదికలను ఆయా వైద్యశాఖలకు పంపించనున్నట్లు తెలిపారు. అనంతరం చింతకాని శివారు నర్సింహాపురం గ్రామంలో పర్యటించారు. అక్కడ కూడా జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు ఎస్ త్రినాథ్, రవిందర్‌రెడ్డి, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ మాలతి, స్థానిక వైద్యాధికారి సుబ్బారావు, సూపర్‌వైజర్లు మంగమ్మ, జైపాల్, ఏఎన్ఎం దివ్య, ఆశా కార్యకర్తలు ఉపేంద్ర, ఉమా, సరస్వతి, కవిత పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు డీడబ్ల్యూవో పరామర్శ

ఖమ్మం కమాన్‌బజార్: స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును స్త్రీ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల జిల్లా అధికారి రాయపూడి వరలక్ష్మి సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, మంత్రి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో శాఖాపరమైన సమస్యల గురించి మంత్రి ఆరా తీశారు. అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేసి, ప్రజలకు చేరువ చేయాలని మంత్రి సూచించారు. మహిళాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని ప్రజలకు చేరేలా చూడాలని అన్నారు. డీడబ్ల్యూవో వెంట రూరల్ సీడీపీవో రత్నకుమారి ఉన్నారు.



మంత్రి తుమ్మలతో డీడబ్ల్యూవో రాయపూడి వరలక్ష్మి

దేవస్థానం కాటేజీలకు 12 శాతం జీఎస్టీ!

భద్రాచలం: భద్రాద్రి దేవస్థానానికి చెందిన కాటేజీలకు సైతం జీఎస్టీ విధించడం సోమవారం నుంచి ప్రారంభమైంది. దేవస్థానంలో 26 కాటేజీలు ఉండగా.. వాటిలో రూ.1500 అద్దె ఉన్న కాటేజీలకు 12 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేయనున్నారు. దీంతో గతంలో రూ.1500 వసూలు చేసిన కాటేజీకి అదనంగా మరో రూ.180 జీఎస్టీ రూపంలో వసూలు చేయనున్నారు. అలాగే రూ.1100 వసూలు చేసే కాటేజీలు, డబుల్‌రూములపై అదనంగా రూ.132 జీఎస్టీ కింద వసూలు చేయనున్నారు. మిగిలిన వెయ్యి రూపాయల లోపు అద్దె ఉన్న కాటేజీలకు జీఎస్టీ పన్ను వర్తించదు.

దేవస్థానంలోకి కొత్తగా ముగ్గురు పండితులు..

దేవస్థానానికి కొత్తగా ముగ్గురు వేద పండితులను అధికారులు నియమించారు. శుక్ల యజుర్వేద పండితుడిగా దామెర నరసింహాచార్యులు, అధర్వ వేద పండితులుగా మల్లూరి రవికుమార్ శర్మ, కృష్ణ యజుర్వేదం పండితుడిగా వేనూర్తుల ఆంజనేయ వరప్రసాద శర్మలను నియమించారు. వారు వేద పండితులుగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు దేవస్థానంలో ఐదుగురు పండితులు ఉండగా.. ఆ సంఖ్య ఎనిమిదికి చేరింది.



భద్రాచలం రామాలయం

ఉపరాష్ట్రపతిని కలిసిన మంత్రి తుమ్మల





ఖమ్మం కలెక్టరేట్: ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా హైదరాబాద్ వచ్చిన వెంకయ్యనాయుడును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఇరువురూ తమ అనుబంధాలను మననం చేసుకున్నారు. ఇదే సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యను కూడా రాజ్‌భవన్‌లో మంత్రి తుమ్మల కలిశారు.

నాడు భద్రాద్రిలో..! నేడు బాసరలో..!!

● గర్భగుడిలోనే చోరీలు జరిగిన వైనం ● రాష్ట్రంలో ఏడాది కాలంలో రెండు ఘటనలు

భద్రాచలం: భక్తులకు ఏదైనా సమస్య, కష్టం వచ్చినా ఆలయాల్లోని దేవుని వద్దకు వచ్చి తమ మొర వినిపించి ఆదుకొమ్మంటారు. కానీ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఆలయాల్లో కొలువు దీరిన దేవుళ్లకే రక్షణ లేకుండాపోతోంది.! రాష్ట్రంలో ఏడాది కాలంలో చోటుచేసుకున్న రెండు సంఘటనలు ఇందుకు అద్దం పడుతున్నాయి. గత ఏడాది ఆగస్టు 19న భద్రాచలంలోని రామయ్య ఆలయంలో స్వామివారి నిత్య కల్యాణంలో వినియోగించే సీతమ్మ మంగళసూత్రం, లక్ష్మణస్వామి పతకం మాయమయ్యాయి. దేవాదాయ శాఖ, పోలీసు అధికారులు విచారణల నేపథ్యంలో అనూహ్యంగా ఆ రెండు ఆభరణాలు బీరువాలోనే లభించడం గమనార్హం. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాగా.. ఏడాది తరువాత మరోసారి బాసర దేవస్థానంలో ఉత్సవ విగ్రహం మాయమై,



భద్రాద్రిలో మాయమై లభ్యమైన ఆభరణాలు (ఫైల్)

తిరిగి బీరువాలోనే లభించడం గమనార్హం. భద్రాద్రి దేవస్థానంలో చోటు చేసుకున్న సంఘటనలో ఆభరణాలు మాయమవడానికి బాధ్యులెవరనే విషయంపై వేసిన విచారణ కమిటీ నివేదిక అటకెక్కగా.. పోలీసు శాఖ సైతం ఈ సంఘటనపై నోరు మెదపకపోవడం పట్ల భక్తుల నుంచి ఆక్షేపణలు వ్యక్తమయ్యాయి. ఈ సంఘటనను మసిపూసి మారేడుకాయ చేసి ఇక్కడ ఏమి జరగలేదని అప్పటి దేవస్థానం ఈవో రమేష్‌బాబు ప్రకటించారు. ఆభరణాల మాయం ప్రత్యక్ష ఘటనలో బాధ్యులను రాష్ట్రస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు ప్రముఖులు రక్షించారనే ప్రచారం ఉంది. ఈ సంఘటనతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నా.. దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం ఏమీ జరగలేదంటూ చేతులు దులుపుకోవడం పట్ల సర్వత్రా ఆక్షేపణలు వ్యక్తమయ్యాయి. కాగా.. బాసరలో అమ్మవారి విగ్రహం మాయమై 24 రోజుల తరువాత లభ్యమైంది. రాష్ట్రంలోని రెండు ప్రధాన దేవస్థానాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పట్ల భక్తులు విస్మయానికి గురవుతున్నారు. ఇకనైనా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, దేవాదాయ శాఖ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

'మట్టి గణపతిని పూజించాలి'

బైపాస్‌రోడ్డు: మట్టి గణపతిని పూజించాలని కోరుతూ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రం పక్కన గల రైతుబజార్‌లో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రసాయనాలతో చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తే నీరు కలుషితమై ప్రాణహాని కలుగుతుందంటూ వివరించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బృంద నాయకులు కే. అంజయ్యకుమార్ పాల్గొన్నారు.

సినిమాలు

● ఆదిత్య	అన్నాబెల్లి
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ
● నర్తకి	లై
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	గౌతమ్‌నందా
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● **ఇంద్ర**

● ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
● మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
● సాయంత్రం : 4.30, 6.00
● రాత్రి : 11.30, 12.30

● **సూపర్ లగ్జరీ**

● ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
● విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వండి

● 'ప్రజావాణి'లో అధికారులకు డీఆర్వో ఆదేశం

కలెక్టరేట్: 'ప్రజావాణి'లో అందిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికీ ప్రాధాన్యమివ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) జె.శివశ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన అర్జీదారులనుంచి దరఖాస్తులను డీఆర్వో స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. తమపరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. పైఅధికారులు, డివిజన్, మండలస్థాయిలో పరిష్కారమయ్యే అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి.. పరిష్కారస్వభావాన్ని వారికి తెలపాలని సూచించారు. ఒకే సమస్యపై అనేకమార్లు దరఖాస్తులురాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల, డివిజన్‌స్థాయిలోనూ గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నామని, ప్రజలు ముందుగా ఆయా ప్రాంతాల్లోనూ దరఖాస్తులను అధికారులకు అందించవచ్చని డీఆర్వో సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజలనుంచి విజ్ఞప్తులను స్వీకరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి శివశ్రీనివాస్

అందిన దరఖాస్తులు ఇవీ..

● తిరుమలాయపాలెంమండలం దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్యదినవేడుకలో తనను జాతీయజెండాను ఆవిష్కరించకుండా వీఆర్వోను ఉసిగొలిపి.. ఆయనతోనే ఆవిష్కరింపజేసి అగౌరవపరిచిన విషయంపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఎం.జ్యోతి డీఆర్వోను కోరారు.

● గ్రామాల్లో దళితులకు కమ్యూనిటీహాళ్లను తక్షణమే నిర్మించాలని కులవివక్ష పోరాట సమితి(కేవీపీఎస్)నాయకులు డీఆర్వోకు విన్నవించారు. నందిపాటి మనోహర్, భద్రూనాయక్ తదితరులు ఉన్నారు.

అధికారుల తప్పిదానికి బలికావాలా..?

'అధికారుల నిర్వాకానికి మేం బలికావాలా.. మా భూములు మాకున్నా, హక్కుపత్రాలను రద్దుచేసే అధికారం ఎవ్వరిచ్చారు?' అంటూ.. పలువురు బాధితరైతులు ఆందోళన వ్యక్తంచేశారు. జడ్పీ సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి'కి కామేపల్లి మండలంలోని 11గ్రామాల రైతులు భారీసంఖ్యలో తరలివచ్చారు. గత కొన్నితరాలుగా వంశపారంపర్యంగా సంక్రమించిన స్థిరాస్తిభూమి.. ఆన్‌లైన్‌లో 'వన్-బి'పట్టాలను తొలగించడంతో మాకు ఆ భూమిపై యాజమాన్యపుహక్కును కోల్పోవాల్సి వచ్చిందంటూ వారు ఆవేదన వ్యక్తంచేశారు. 2014 లోనే '6ఎ' నమూనాలద్వారా దరఖాస్తుచేసుకోగా.. మావద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా గుర్తించి, పట్టాపాస్‌పుస్తకాలు టైటిల్‌డీడ్-1బిలో ఆన్‌లైన్‌లో నమోదుచేశారని బాధిత రైతులు డీఆర్వోకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి

● ప్రజాదివస్‌లో సీపీ తఫ్సీర్ ఇక్బాల్

క్రైం: ప్రజాదివస్‌లో ప్రజలు చేసిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ అధికారులు వెంటనే స్పందించాలని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను ఆయన పరిశీలించారు. మొదటి భార్యనుంచి విడాకులు తీసుకున్నానని నమ్మించి ఓ వ్యక్తి తనను రెండో పెళ్లి చేసుకున్నాడని, తమకు ఒక పాప పుట్టిన తరువాత వదిలేసి వెళ్లాడని ఆరోపిస్తూ ఖమ్మానికరరి చెందిన ఒక మహిళ పిర్యాదు చేయగా పరిశీలించాలని సీపీ ఆదేశించారు. తన పొలంలోకి సాగునీటిని రానివ్వకుండా తన ఇద్దరు కుమారులు, మరో వ్యక్తితో కలిసి అడ్డుకుంటున్నారని చింతకానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేయగా పరిశీలనకు ఆదేశించారు. మధిర మండలంలోని తన పొలాన్ని కొందరుఆక్రమించి తమ హద్దులు పాతుకున్నారని ఇదేమని ప్రశ్నిస్తే వృద్ధులమైన తమను బెదిరిస్తున్నారని ఖమ్మానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేయగా విచారించాలని సీపీ ఆదేశించారు. ఈనెల 15న కొంత మంది వ్యక్తులు తనపై దాడి చేసి అవమాన పరిచారని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదును పరిశీలించి న్యాయం చేయాలని తల్లాడకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేయగా విచారించాలని సీపీ ఆదేశించారు. తన కుమారై ఆత్మహత్యకు కారణమైన వారిపై విచారణ జరిపి కఠిన చర్య తీసుకోవాలని మధిరకు చెందిన ఓ మహిళ చేసిన ఫిర్యాదుపై విచారించాలని సీపీ ఆదేశించారు.

'సీజనల్ వ్యాధులు అరికట్టాలి'

మయూరి సెంటర్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలని కోరుతూ పీవైఎల్ - పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో మామిళ్లగూడెంలో పీహెచ్‌సీ వైద్యాధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ - పీవోడబ్ల్యూ నాయకులు మాట్లాడారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు నీరు నిల్వ ఉండి ప్రజలు రోగాలబారిన పడుతున్నారని, వెంటనే సబ్ సెంటర్ పరిధిలో వైద్యశిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. జగన్, టి. జాన్సీ, రాకేష్, శిరోమణి, లలిత, మంగతాయి పాల్గొన్నారు.

మానవ హక్కుల కమిషన్‌కు

సర్పంచ్ ఫిర్యాదు

కలెక్టరేట్: తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ మాళోతు జ్యోతి తనకు జరిగిన అన్యాయంపై సోమవారం హైదరాబాద్‌లోని మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఈనెల 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కొందరి ప్రమేయంతో గ్రామ వీఆర్వో తాను ఎగురవేయాల్సిన జాతీయ జెండాను నిబంధనలకు విరుద్ధంగా ఎగురవేశారని, రాజ్యాంగం ద్వారా తనకు కలిగిన హక్కుకు భంగం కలిగించారని సర్పంచ్ జ్యోతి ఫిర్యాదు చేసింది. భద్రాద్రికొత్తగూడెం బూర్గంపాడు మండల కేంద్రంలోనూ తహసీల్దార్ కార్యాలయంలో దళిత మహిళా సర్పంచ్ పట్ల కూడా అతను అగౌరవంగా ప్రవర్తించారని, దళితులు, గిరిజనుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని వారి పక్షాన విద్యార్థి సంఘాల నాయకులు మానవహక్కుల సంఘానికి ఫిర్యాదుచేశారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలలు



బాలలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న చైల్డ్‌లైన్ బృందం

కమాన్‌బజార్: తప్పిపోయి వచ్చిన ఇద్దరు బాలలను సోమవారం చైల్డ్‌లైన్ - 1098 బృందం తల్లిదండ్రులకు అప్పగించింది. చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ కే. శ్రీనివాస్ కథనం ప్రకారం... నెల్లూరు జిల్లా టెక్కలికి చెందిన ఎలుగు నర్సింహారావు, మోహన్‌లు వారి సమీప బంధువులు ఖమ్మంలో ఉండటంతో ఇక్కడకు వచ్చారు. వారు బాతులు పెంచుతూ సంచార జీవనం సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈ నెల 18న వారికి సంబంధించిన ఇద్దరు బాలురు తప్పిపోయి ఖమ్మం రైల్వేస్టేషన్‌లో తిరుగుతుండగా కిరణ్ అనే వ్యక్తి 1098కి సమాచారం ఇచ్చారు. దీంతో చైల్డ్‌లైన్ బృందం వారిని రక్షించి సీడబ్ల్యూసీ చైర్మన్ ఎంఎల్ ప్రసాద్ ఆదేశాల మేరకు చికిత్స అందించారు. వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి సోమవారం అప్పగించారు. ఈ కార్యక్రమంలో భారతి, సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన అధికారిని

కోల్పోయాం

మంత్రి తుమ్మల నివాళి

కలెక్టరేట్: రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కె ప్రసాద్ మరణంతో రాష్ట్రం ఓ నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోయిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. పీవీఆర్‌కే ప్రసాద్ మరణవార్తను తెలుసుకున్న మంత్రి తుమ్మల సోమవారం ప్రసాద్ భౌతికఖాయానికి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీవీఆర్‌కే జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన తరుణంలో అభివృద్ధికి తనదైన ముద్రవేశారని తుమ్మల శ్లాఘించారు. విశాఖ పోర్ట్ చైర్మన్‌గా, దివంగత ప్రధాని పీవీ నర్సింహారావు వ్యక్తిగత కార్యదర్శిగా పీవీఆర్‌కే చేసిన సేవలు కొనియాడదగినవని అన్నారు. తిరుమల దేవస్థానం అభివృద్ధిలోనూ ఆయన పాత్ర కీలకమైదని తుమ్మల ప్రశంసించారు. ఆయన మృతి బాధాకరమని తుమ్మల పేర్కొన్నారు.

ఎనిమిది మంది జూదర్ల అరెస్ట్

క్రైం: నగరంలోని దానవాయిగూడెం డంపింగ్‌యార్డ్ పరిసరాల్లో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అర్బన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారి నుంచి రూ. 7040 స్వాధీనం చేసుకున్నారు. పూల పాండు, రాచమళ్ల రాంబాబు, కొప్పుల వెంకన్న, కె. రాము, సుదిమళ్ల సాయికుమార్, బొడ్డు వెంకన్న, వెం. వెంకటరావు, నాగటి సాయికృష్ణలను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు ఇఫ్టూ మద్దతు

మయూరి సెంటర్: బ్యాంకుల విలీనాన్ని, మూసివేతను నిరసిస్తూ నేడు జరిగే బ్యాంకుల జాతీయ సమ్మెకు ఇఫ్టూ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ. వెంకన్న, జిల్లా కార్యదర్శి జి. రామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏఐటీయూసీ మద్దతు

అర్బన్: బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బిజిక్కెమెట్, సింగు నర్సింహారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్‌గా రాంబాబు

అర్బన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్‌గా తుమ్మా రాంబాబు నియమితులయ్యారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అయితం సత్యం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు బండి మణి, మైనార్టీ సెల్ నాయకులు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో బదిలీలు షురూ..!

కార్పొరేషన్: కార్పొరేషన్‌లో బదిలీలు ప్రారంభమయ్యాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో పని చేస్తున్న ఇద్దరు ఉద్యోగులు జీహెచ్ఎంసీకి బదిలీ అయ్యారు. కాగా వారి స్థానంలో జీహెచ్ఎంసీ నుంచి ఇద్దరు ఉద్యోగులు బదిలీపై రానున్నారు. మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఎన్నో ఏళ్లుగా పాతుకుపోయి అవినీతికి పాల్పడుతున్నారని మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గతంలోనే పేర్కొన్నారు. ఆయా ఉద్యోగులను బదిలీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని కూడా ప్రకటించారు. అయితే నెలల కాలం గడిచినా బదిలీలు లేకపోవడంతో ఇక బదిలీలు ఉండవని భావించారు. అయితే ఆకస్మికంగా జీహెచ్ఎంసీ ఉద్యోగులు ఇద్దరు ఖమ్మం కార్పొరేషన్‌కు, ఇక్కడి ఉద్యోగులు జీహెచ్ఎంసీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ఏసీపీ, టీపీఎస్ బదిలీ

కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఆర్. శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ కళ్యాణ చక్రవర్తిని జీహెచ్ఎంసీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. సోమవారం ఏసీపీని, టీపీఎస్‌ను కమిషనర్ బి. శ్రీనివాస్ రిలీవ్ చేశారు.

టౌన్ ప్లానింగ్ నుంచి ఇద్దరు బదిలీ



కార్పొరేషన్ కార్యాలయం

నూతన ఏసీపీగా క్రిష్టఫర్ రాజు

కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ నూతన ఏసీపీగా క్రిష్టఫర్ రాజును ప్రభుత్వం నియమించింది. ఆయనను జీహెచ్ఎంసీ నుంచి ఖమ్మానికి ప్రభుత్వం బదిలీ చేసింది. అలాగే టీపీఎస్‌గా అశోక్‌ను నియమించింది. అశోక్ కూడా జీహెచ్ఎంసీ నుంచి బదిలీ అయ్యారు. నూతన ఏసీపీ, టీపీఎస్ రెండు రోజుల్లో విధుల్లో చేరతారని తెలిసింది.

జీహెచ్ఎంసీ ఉద్యోగులపైనే దృష్టి

జీహెచ్ఎంసీలో ఏళ్ల తరబడి పాతుకుపోయి అవినీతికి పాల్పడుతున్నారని మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి వచ్చింది. ముఖ్యంగా నాలాలపై ఆక్రమణలను పట్టించుకోలేదని, ఇష్టారీతిగా నిర్మాణాలు చేపట్టినా సొమ్ములు తీసుకుని అనుమతులు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఉద్యోగులను కార్పొరేషన్‌కు బదిలీ చేస్తారనే విషయం ప్రచారంలోకి వచ్చింది. ఖమ్మం కార్పొరేషన్‌లో ఉద్యోగులు ఎంతకాలంగా పనిచేస్తున్నారో కూడా ప్రభుత్వం గతంలో లెక్కలు తీసింది. జీహెచ్ఎంసీలో టౌన్‌ప్లానింగ్ విభాగంపై ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఖమ్మం కార్పొరేషన్‌లో టౌన్‌ప్లానింగ్ విభాగంపై కూడా గతంలో ఆరోపణలు రాగా ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్, టీపీఎస్ కళ్యాణ చక్రవర్తిలను జీహెచ్ఎంసీకి, అలాగే జీహెచ్ఎంసీ ఏసీపీ క్రిష్టఫర్‌రాజు, టీపీఎస్ అశోక్‌లను ఖమ్మం కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

'నిత్యావసర ధరలను నియంత్రించాలి'

అర్బన్: ప్రభుత్వం నిత్యావసర వస్తు ధరలను, కూరగాయల ధరలను నియంత్రించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ జిల్లాకార్యాలయంలో నిర్వహించిన టుటౌన్ ఏరియా కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోయలేని ధరల భారం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రైతు బజార్లలో దళారులను ఏరివేసి ధరలను తగ్గించాలని కోరారు. బోర్డు మీద ఉన్న ధరలను అమలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు యానాలి సాంబశివరెడ్డి, సైదా, సంజీవరావు, పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న సలాం

హైవేలను జిల్లా రోడ్లుగా మార్చాలని వినతి

కమాన్‌బజార్: హైవేలను జిల్లా రోడ్లుగా మార్చాలని వైన్స్ అండ్ బార్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావును సోమవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. హైవేల వెంట వైన్ షాపులు తొలగించడం ద్వారా జనావాసాల్లో నిర్వహించలేమని, ఇబ్బందిగా ఉంటుందని వివరించారు. హైవేలను జిల్లా రోడ్లుగా మార్చడం ద్వారా సమస్య ఉండదని తెలిపారు. లాటరీ విధానాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలన్నారు. మద్యాన్ని షాపులకు ఏడు రెట్లు అందిస్తున్నారని, తద్వారా కమీషన్ తగ్గుతోందని అన్నారు. లైసెన్స్ ఫీజులు తగ్గించి తొమ్మిది రెట్ల మద్యాన్ని సరఫరా చేయాలన్నారు. మంత్రులను కలిసిన వారిలో యూనియన్ నాయకులు విష్ణు, నాగేశ్వరరావు, రమణ, మధు, తిరుపతిరావు, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ ఉన్నారు.



మంత్రి పద్మారావును కలిసిన వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ నాయకులు

న్యాయ పరిపాలనలో శిక్షణ

టౌన్: ఉమ్మడి జిల్లాకు చెందిన షెడ్యూల్ కులాల న్యాయశాస్త్ర పట్టభద్రులకు న్యాయ పరిపాలనలో శిక్షణ ఇస్తున్నామని, ఆసక్తి గల వారు ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. శిక్షణకాలంలో నెలకు రూ. 1000 వంతున మూడేళ్లు ఉపకారవేతనం చెల్లిస్తామని, అలాగే ఫర్నీచర్, పుస్తకాల నిమిత్తం మొదటి ఏడాది రూ. 6వేలు చెల్లిస్తామని పేర్కొన్నారు ఎన్‌రోల్‌మెంట్ ఫీజు రీయింబర్స్ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 2 లక్షలను మించకుండా ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 30వ తేదీ వరకు డీఆర్‌డీఏలోని ఎస్సీ కార్పొరేషన్‌లో అందజేయాలని కోరారు.

ధార్మిక పరీక్షల్లో ప్రతిభ

సాంస్కృతికం: టీటీడీ, ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో నిర్వహించిన 34వ సనాతన ధార్మిక పరీక్షల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభను చూపారు. జిల్లాస్థాయిలో 8, 9, 10, తరగతుల విభాగంలో ప్రథమ బహుమతిని ఎస్‌కే. అఫ్రిన్ బేగం (కేవీఎం స్కూల్ ఖమ్మం) ద్వితీయ బహుమతి జయప్రద (ఖమ్మం), జి. అనూష (గోవిందాల), 6, 7 తరగతుల్లో జి. శ్యామ (పొల్వంచ) అనిల్‌కుమార్ (సీతంపేట), జ్యోత్స్న(ఖమ్మం) సాధించారు. విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రాన్ని సోమవారం ఖమ్మంలో టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి అందజేశారు. ప్రథమ బహుమతి రూ.1000, ద్వితీయ బహుమతి రూ. 750, తృతీయ రూ.500 అందించారు.

వ్యవసాయరంగ బాంధవుడు కేసీఆర్

- అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డును పొందడం అభినందనీయం
- ఏఎంసీ చైర్మన్ గుండాల కృష్ణ

స్పోర్ట్స్: తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగాన్ని మార్చడానికి నిరంతరం ప్రణాళికలు తయారుచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారత ఆహార వ్యవసాయ మండలి ఆధ్వర్యంలో స్వామినాథన్ అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డును ప్రకటించడం హర్షణీయమని ఖమ్మం ఏఎంసీ చైర్మన్ గుండాల కృష్ణ పేర్కొన్నారు. సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా జిల్లాలోని 320 చెరువులను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి ఈ రోజున వ్యవసాయరంగాన్ని పండుగలా చేయడానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని రైతులకు రూ.17వేల కోట్లు రుణమాఫీ చేసి రైతు బాంధవుడిగా పేరు సంపాదించారని పేర్కొన్నారు. గతంలో ఎరువులు, విత్తనాల కోసం ఎన్నో ఇబ్బందులు పడిన రైతులకు వాటిని సులువుగా అందించారని, రాష్ట్రంలో దేశ ఉత్పత్తుల ఆధారంగా వ్యవసాయ విస్తరణ అధికారులను సైతం ఏర్పాటు చేశారన్నారు. రైతులకు విద్యుత్తు సమస్యలు రాకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. త్వరలో మార్కెట్‌కు సంబంధించిన అన్ని మండలాల్లో రైతుబంధు పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.

జంతర్‌మంతర్ ధర్నాలో ఎన్డీ నేతలు

అర్బన్: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్‌ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో జిల్లాకు చెందిన సీపీఐ ఎంఎల్ (ఎన్డీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావుతోపాటు నేతలు సీవై పుల్లయ్య, ఏ. అశోక్, తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పోటు రంగారావు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై గళమెత్తే ధర్నా చౌక్‌ను టీఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తివేయటం అప్రజాస్వామిక చర్య అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ధర్నా చౌక్‌ను ఎత్తివేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ధర్నాలు నిరసనలు తెలియ జేసే హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు.



ధర్నాలో పోటురంగారావు తదితరులు

దోమల్ని నివారించాలి: డీఎంవో రాంబాబు

ఎడ్యుకేషన్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి రాంబాబు మాట్లాడారు. దోమల్ని నివారించాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గంబూషియా చేపల్ని మురుగునీటి గుంతల్లో వదలాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధురి, ఎన్ఎస్ఎస్ పీవో పి.కృష్ణవేణి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

'పిల్లలందరికీ టీకాలు వేసేందుకు కృషి'

కామేపల్లి: మండలంలోని గ్రామాల్లో ప్రతీ పిల్లవాడికి రుబెల్లా టీకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు కామేపల్లి పీహెచ్‌సీ సీహెచ్‌వో జ్యోతిసుగుణశ్రీ అన్నారు. మండల కేంద్రంలో ఎస్టీ బాలికల వసతిగృహం బాలికలకు సోమవారం రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతీ ఒక్కరికి టీకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎస్ రమాదేవి, సిబ్బంది తిరుమలయ్య, సునీత, ఉష, వార్డెన్ వసంత, హెచ్ఎం రామారావు పాల్గొన్నారు.

● ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని కలిసిన జిల్లా నేతలు





ఉపరాష్ట్రపతిని అభినందిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పౌర సన్మాన సభకు హాజరైన కొండబాల, బేగ్ తదితరులు

టౌన్: ఉపరాష్ట్రపతిగా ఎన్నికై తొలిసారి సోమవారం హైదరాబాద్ వచ్చిన ఎం. వెంకయ్యనాయుడిని జిల్లా నాయకులు కలిశారు. ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థచైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎస్‌డీ బుడాన్‌బేగ్ సోమవారం కలిశారు. సీఎం కేసీఆర్‌తో పాటు ఎంపీ పొంగులేటి వెళ్లగా సీఎం ఉప రాష్ట్రపతికి టీఆర్ఎస్ ఎంపీలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు ఉపరాష్ట్రపతికి అభినందనలు తెలిపారు.

శివాలయంలో ఘనంగా పూజలు



కామేపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

కామేపల్లి: మండల కేంద్రంలోని శ్రీబాల త్రిపుర ఇష్టకామేశ్వరి (శివాలయం) ఆలయంలో భక్తులు సోమవారం పూజలు చేశారు. శ్రావణ మాసం చివరి సోమవారం, అమావాస్య కావడంతో భక్తిశ్రద్ధలతో శివపార్వతులకు అభిషేకాలు నిర్వహించారు. మందార పూలతో స్వామివారిని అలంకరించారు. వచ్చిన భక్తులకు సాయిరాం పూజారి సోమవార విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరరాఘవులు, వినయ్, నల్లమోతు రంగారావు, కోట స్వప్న, తెల్లబోయిన అరుణ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు ధర్నా నోటీసు

ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం డీఈవోకు యూటీఎఫ్ నేతలు నోటీసులు ఇచ్చారు. జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల్ని 10 రోజుల్లో పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళనలు, ధర్నాలు చేస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘ నేతలు వీరబాబు, నాగమల్లేశ్వరరావు, మహబూబ్ ఆలీ ఉన్నారు.

పశువుల బీమా పథకం ప్రారంభం



మాట్లాడుతున్న కొర్లకుంట నాగేశ్వరరావు

టౌన్: ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంలో పశువుల బీమా పథకాన్ని జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ కే. నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పాల ఉత్పత్తిదారుల సమాఖ్య అధ్యక్షుడు సామినేని హరిప్రసాద్, డీఎల్‌డీఏ కార్యనిర్వహణాధికారి డాక్టర్ కేవీ నారాయణ మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా మంగళగూడెంలో బీమా పథకం అమలు చేస్తున్నామన్నారు. కేంద్రప్రభుత్వం 50 శాతం, రాష్ట్రప్రభుత్వం 30 శాతం చెల్లిస్తుందని, రైతులు కేవలం 20 శాతం పాలసీ చెల్లించాలన్నారు. అనంతరం 10 పశువులకు బీమా చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డీడీ కే. రవికుమార్, పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ఉపాధ్యక్షుడు బోజెడ్ల వెంకటయ్య, పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ శ్రీనివాసరావు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శంకరయ్య, మండల పశువైద్యాధికారి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పీవీఆర్‌కే మృతి పట్ల సంతాపం

సాంస్కృతికం: జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన పీవీఆర్‌కే ప్రసాద్ మరణం పట్ల ఖమ్మం కళాపరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు అప్పారావు, డాక్టర్ నాగబత్తిని రవి తీవ్ర సంతాపం తెలిపారు.

బాలికపై లైంగికదాడియత్నం, ఏడాది జైలు

లీగల్: ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన ఓ బాలికపై లైంగికదాడికి యత్నించిన కేసులో నిందితుడైన బోడేపూడి సమ్మయ్యకు సంవత్సరం జైలు శిక్షతోపాటు మూడు సెక్షన్‌ల కింద రూ.మూడు వేల జరిమానా విధిస్తూ ఖమ్మం ఒకటో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. ప్రేమలత సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... 2016 నవంబర్ 20వ తేదీన నిందితుడు సమ్మయ్య చొక్కా జేబు నుంచి బాలిక రూ.100 తీసింది. దీంతో సమ్మయ్య ఆ బాలికను అదే గ్రామంలోని పాడుబడిన ఇంట్లోకి తీసుకెళ్లి లైంగికదాడికి యత్నించాడు.

ఈ విషయంపై నిందితురాలి తల్లి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు నిందితుడిపై కేసునమోదు చేసి అరెస్టు చేశారు. కేసును విచారించి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. న్యాయమూర్తి కేసును విచారించి నేరం రుజువుకావడంతో నిందితునికి పై విధంగా శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరపున కొండపల్లి జగన్మోహన్‌రావు వాదించగా లైజన్ ఆఫీసర్ పి. భాస్కర్‌రావు సహకరించారు.

ఎస్వీఎం రెజొనెన్స్‌లో విద్యార్థులకు టీకాలు



విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

ఎడ్యుకేషన్: నగరంలోని ఎస్వీఎం రెజొనెన్స్ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ఎంఆర్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఆర్వీ. నాగేంద్రకుమార్, కే. శ్రీధర్‌రావు, నీలిమ మాట్లాడారు. ఈ టీకాలు వేయడం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో అర్బన్ సీవో నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తుచౌర్యంపై కేసు నమోదు

కమాన్‌బజార్: రెండోసారి విద్యుత్తుచౌర్యానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను సోమవారం అరెస్ట్‌చేసి జిల్లా సెషన్స్ కోర్టులో హాజరుపరిచినట్టు విజిలెన్స్ అండ్ ఏపీటీఎస్ ఇన్‌స్పెక్టర్ భీమశర్మ తెలిపారు. ఏన్కూరు మండలం కోదండరాంపురానికి చెందిన బానోతు ఈశ్వర్, కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన తుడుం రమేష్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. అక్రమంగా విద్యుత్తు వినియోగించవద్దని సూచించారు.

స్టేడియంలో రన్నింగ్ ట్రాక్‌కు మరమ్మతులు



మరమ్మతుల కోసం సిద్ధం చేసిన మట్టి

స్పోర్ట్స్: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలోని రన్నింగ్ ట్రాక్‌నకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ (శాట్స్) ఆదేశాల మేరకు మరమ్మతులు ప్రారంభించారు. ట్రాక్ రిపేర్ పనులకు రూ.1 లక్ష 4వేలు మంజూరైనటుల డీవైఎస్‌వో పరందామిరెడ్డి తెలిపారు. ట్రాక్‌ను కొన్ని సంవత్సరాలుగా రిపేరు చేయకపోవడంతో రన్నింగ్ చేసే క్రీడాకారులకు మోకాళ్లు, మడమలు నొప్పులు వస్తున్నాయి. దీంతో ట్రాక్‌ను రిపేర్ చేస్తున్నామని తెలిపారు. ట్రాక్‌ను రిపేర్ చేస్తుండటంతో అథ్లెటిక్స్ అకాడమీ క్రీడాకారులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

6వ రోజు సెర్ప్ ఉద్యోగుల సమ్మె



అంబేద్కర్ విగ్రహానికి వినతి అందిస్తున్న ఉద్యోగులు

బైపాస్‌రోడ్డు: నగరంలోని ధర్నాచౌక్‌లో సెర్ప్ ఉద్యోగుల చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ధర్నాచౌక్ నుంచి జడ్పీసెంటర్, అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. సుజాత, కార్యదర్శి అరుణ మాట్లాడారు. ఈ సమ్మెకు రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్‌కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాత, స్వాతి, ఈశ్వరి, చంటి పాల్గొన్నారు.

'సొసైటీ సేవలను వినియోగించుకోవాలి'

కామేపల్లి: మండలంలోని కొండాయిగూడెం రైతులు, చిరువ్యాపారులు సొసైటీ సేవలను వినియోగించుకుని అభివృద్ధి సాధించాలని ఆ సొసైటీ అధ్యక్షుడు దండగల భద్రయ్య అన్నారు. మండలంలోని కొండాయిగూడెం సొసైటీ కార్యాలయంలో చిరువ్యాపారులకు సోమవారం రుణాలు అందజేశారు. అనంతరం ఇటీవల మృతిచెందిన దిరిశాల పుల్లయ్య కుటుంబసభ్యులకు రూ 50 వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఐతనబోయిన విఠల్‌రావు, రైతులు కొమ్మినేని శ్రీనివాసరావు, దూగట్ల వీరన్న, నవీన్, వెంకటనారాయణ, నాగేశ్వరావు పాల్గొన్నారు.

విద్యార్థిని వేధించిన యువకుడిపై కేసు

కారేపల్లి: విద్యార్థినిని వేధిస్తున్న మండలంలోని స్టేషన్‌చీమలపాడుకు చెందిన బాదవత్ వీరన్నపై సోమవారం కేసునమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. వీరన్న బీటెక్ చదువు మధ్యలో ఆపి జులాయిగా తిరుగుతున్నాడని ఎస్‌ఐ తెలిపారు. కారేపల్లిలో చదువుతున్న ఓ విద్యార్థినిని వేధిస్తుండడంతో ఆమె ఫిర్యాదు చేసిందన్నారు. వీరన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	46
వంకాయ	40
బెండకాయ	24
పచ్చిమిర్చి	30
కాకరకాయ	30
బీరకాయ	30
సొరకాయ	15
దొండకాయ	24
పొట్లకాయ	24
దోసకాయ	30
చిక్కుడు	30
గోరుచిక్కుడు	30
క్యాబేజీ	24
ములక్కాయ(1)	5
ఆలుగడ్డ	14
చామగడ్డ	34
క్యారెట్	50
బీట్‌రూట్	24
ముల్లంగి	40
కంద	60
బీన్స్	80
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	35

- ఖమ్మం స్పోర్ట్స్

బాలికపై లైంగికదాడి యత్నం

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటలో షైనర్‌పై ఓ బాలుడు లైంగికదాడియత్నాం చేశాడు. ఆదివారం రాత్రి చోటుచేసుకున్న ఈసంఘటనపై సోమవారం బాధిత బాలిక తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేశారు. బాలిక వీధిలో నడుచుకుంటూ వెళుతుండగా లైంగికదాడికి పాల్పడేందుకు యత్నించగా కేకలు వేయడంతో నిందితుడు పరారయ్యాడు.

కూసుమంచి సమాచారం

తహసీల్దార్	97013 46958
ఎంపీడీవో	94409 06916
సీఐ	94409 04879
ఎస్‌ఐ	94409 04884
ఎక్సైజ్ సీఐ	94409 02672
ఎంఈవో	94412 74719
ఏవో	88866 14227
ఏడీఈ ట్రాన్స్‌కో	94408 11530
ఏఈ ట్రాన్స్‌కో	94408 11544
ఏఈ పీఆర్	98492 54242
ఈవోపీఆర్‌డీ	94906 10820
డీఈ ఆర్‌డబ్ల్యూఎస్	98483 34435

భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

మంత్రి తుమ్మలను కోరిన భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు

నేలకొండపల్లి: భక్తరామదాసు పేరిట సేవా సంస్థను ఏర్పాటు చేసి ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేలకొండపల్లి భక్తరామదాసు సర్వీస్ సొసైటీకి భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సర్వీస్ సొసైటీ సభ్యులు సోమవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మలకు వినతి పత్రం అందచేశారు. తొలుత మంత్రి తుమ్మల పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్పందించిన మంత్రి తుమ్మల స్థలాన్ని కేటాయించే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌ను కోరారు. అదే సమయంలో భక్తరామదాసు స్మారక మందిరం వద్ద మ్యూజియం నిర్మించటానికి మందిరం చుట్టుపక్కల ఉన్న ఇళ్లవారు స్థలాలిచ్చే విధంగా కృషి చేయాలని మంత్రి తుమ్మల సొసైటీ సభ్యులను కోరారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చా రఘుపతిరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు గెల్లా జగన్మోహన్‌రావు, నెల్లూరి వీరబాబు, కోశాధికారి భవనాశి దుర్గారావు, వెంకటరామారావు, గంజికుంట్ల వెంకన్న, కొత్తా రమేష్, లెనిన్, బాస్కర్‌రావు, అర్వపల్లి రామారావు, శ్రీనివాసరావు, గడిపూడి రామారావు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.


మంత్రి తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న సర్వీస్ సొసైటీ సభ్యులు

ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని నియమించాలి

గ్రీవెన్స్‌లో చెన్నారం గ్రామస్థుల వినతి

నేలకొండపల్లి: నేలకొండపల్లి మండలం చెన్నారం ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న జి.పుల్లారావు 2015 అక్టోబర్ 28నుంచి విధులకు హాజరు కాక పోవటంతో విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని, వెంటనే ఉపాధ్యాయుడి నియమించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో చెన్నారం గ్రామస్థులు వినతిపత్రం అందచేసారు. గ్రామస్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఈవిద్యా సంవత్సరంలో ఇంత వరకు విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంగ్ల ఉపాధ్యాయుని నియమించాలని కలెక్టర్‌ను కోరారు. మండల ఉపాధ్యక్షుడు రచ్చా నర్సింహారావు, సర్పంచ్ సరస్వతి, చాగంటి నారాయణలతో పాటు దాదాపు 50 మంది వరకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

విలీనం చేయొద్దు

వీఆర్వోల అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నె

తిరుమలాయపాలెం: నిజాం పాలన నుంచి కొనసాగుతున్న రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయశాఖలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నె గురుమూర్తి తెలిపారు. సోమవారం తిరుమలాయపాలెంలో సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీఆర్వో, వీఆర్ఏలను రెవెన్యూ వ్యవస్థలో కొనసాగించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాల్లో రెవెన్యూ సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయశాఖలో విలీనం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా కార్యచరణ కమిటీ రెవెన్యూ (జేఏసీ) పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే వీఆర్వోలను డిప్యూటీ కలెక్టర్ల వరకు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయంపై వీఆర్వోలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు తేజావత్ కేశ్యా, మండల అధ్యక్షుడు సుధీర్, నాయకులు సీతారాంరెడ్డి, తిరుమలరావు, నర్సిరెడ్డి, మీరాకుమారి పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని ఆందోళన



ఆందోళన నిర్వహిస్తున్న నిర్వాసితులు

కూసుమంచి: గుడుంబా నిర్వాసితులకు రు.రెండులక్షలతో ప్రత్యామ్నాయ ఉపాధిని చూపించాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. మండల కార్యదర్శి వెంకటరెడ్డి మాట్లాడుతూ గుడుంబా తయారీదారులందరికి ప్రత్యామ్నాయ వ్యాపారం చేసుకునేందుకు రు.రెండులక్షల పూర్తి సబ్సిడీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కేవలం పదుల సంఖ్యలో యూనిట్లను మంజూరు చేసి చేతులు దులుపుకొందని అన్నారు. నిర్వాసితులందరికి ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బారి మల్సూర్, భూక్య సంతు, తాళ్లూరి వెంకటేశ్వర్లు రమణారెడ్డి, బాసునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో చోరీ


బీరువా తాళాలు పగులగొట్టిన దృశ్యం

నేలకొండపల్లి: నేలకొండపల్లి పాతబస్టాండ్ సమీపంలో, బాలికల ఉన్నత పాఠశాల పక్కన ఉన్న దేవులపల్లి సుధాకర్‌రావు ఇంట్లో సోమవారం తెల్లవారుఝామున దొంగలు పడ్డారు. ఇంట్లో ఉన్న రెండు బీరువాలను పగులగొట్టారు. విలువైన వస్తువులు ఏవీ దొరక్క పోవటంతో ఇంట్లో ఉన్న 32ఇంచుల ఎల్‌ఈడీ టీవీని, రూ.1000 నగదును చోరీచేశారు. ఇంటి యజమాని సుధాకర్‌రావు కుటుంబంతో నాలుగురోజుల క్రితం హైదరాబాద్‌లో ఉన్న కుమారుడి ఇంటికి వెళ్లారు. సుధాకర్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బహిరంగ విసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దండి: ఎంపీడీవో

నేలకొండపల్లి: మండలాన్ని బహిరంగ మల,మూత్ర విసర్జన లేని మండలంగా తీర్చి దిద్దాలని, ఆదిశగా సర్పంచ్‌లు, కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్పంచ్‌లు, కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. గ్రామాల్లో మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించి మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిలో మరుగు దొడ్డి ఉండాలని, ఉండటమే గాకుండా మరుగు దొడ్డిని ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కలిగించాలని ఎంపీడీఓ కోరారు.. సమావేశంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్

ఖమ్మంరూరల్: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మండపాలు ఏర్పాటు చేసే నిర్వహకులు అనుమతులు తీసుకోవాలని రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్ తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్లో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ఘర్షణలకు తావులేకుండా నిర్వహించాలన్నారు. మైకుల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని రాత్రి 10గంటలు దాటితే వెంటనే నిలిపివేయాలన్నారు. డీజేల ఏర్పా టు నిషేధించినట్లు తెలిపారు. నిర్వహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని తెలిపారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ తిరుపతిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీపీ సురేష్‌కుమార్

చెర్వుమాధారం చెరువుకు బుంగ..

• పట్టించుకోని అధికారులు • ఆందోళనలో అన్నదాతలు


షాజీదా చెరువుకు బుంగపడిన దృశ్యం

చెర్వుమాధారం(నేలకొండపల్లి): చెర్వుమాదారంలోని షాజీదా చెరువుకు నక్కల తూము వద్ద గండి(బుంగ) పడి నీళ్లు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. చెరువులో నీళ్లున్నాయన్నా ఆశతో చెరువు కింద పొలాల్లో నాట్లు వేశారు. కానీ నక్కల తూము వద్ద పెద్ద బుంగ పడి నీళ్లు పోతున్నాయని అధికారులకు తెలిపినా, బుంగ పడి నెల రోజులు దాటినా పట్టించుకున్న వారే లేరని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే బుంగను పూడ్చటానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ఖమ్మంరూరల్: మండలంలోని తల్లంపాడు చెరువు సమీపంలో వ్యవసాయబావులకు విద్యుత్ అందించేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఏర్పాటుచేసిన దిమ్మె శిథిలావస్థకు రావడంతో ఎప్పుడు కూలుతుందోనని రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని కోరుతున్నారు.


శిథిలావస్థలో ట్రాన్స్‌ఫార్మర్ గద్దె